

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

చిత్తూరు తిరుపతి

మంగళవారం 2 సెప్టెంబర్ 2025



# సంపదను పెంచుకో.. ఇతరలకు పంచుకో: వెంకయ్య నాయుడు



- ట్రస్ట్ అధినేత గౌరి శంకర్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కార్యక్రమం
- విశిష్ట అతిధులుగా పాల్గొన్న భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు
- వెంకయ్య నాయుడుకు ఘన స్వాగతం పలికిన ట్రస్ట్ అధినేత గౌరి శంకర్
- ట్రస్ట్‌లో పలు సేవా కార్యక్రమాలను ప్రారంభించిన వెంకయ్య నాయుడు
- తన సువర్ణ చేతుల మీదుగా విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణి
- ముఖ్య అతిధులుగా విచ్చేసిన ఎమ్మెల్యే నెలవల విజయ్‌శ్రీ

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** సంపదను పెంచుకొని దాన్ని ఇతరలకు పంచె విధంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని భారతదేశ మాజీ ఉప రాష్ట్రపతి, పద్మ విభూషన్ ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు.మండల కేంద్ర మైన పెళ్లకూరు నందు చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ అధినేత చాగణం గౌరిశంకర్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలకు శంకు స్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధులుగా భారతదేశ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ముఖ్య అతిధులుగా సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డా. నెలవల విజయ్ శ్రీ,స్వర్ణ భారతి మేనేజింగ్ ట్రస్టీ దీపా వెంకట్ పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు ట్రస్ట్ అధినేత గౌరిశంకర్ ఘన స్వాగతం పలికారు.అక్కడ ఏర్పాటు చేసిన పలురకాల సేవ కార్యక్రమాల శిలా ఫలకాలను ఆయన చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతమైన పెళ్లకూరులో పది మందికి సహాయం చేసే విధంగా ట్రస్ట్ ని ఏర్పాటు చేయడం దానికి నామకరణం తల్లిదండ్రుల పేర్లు పెట్టడం ఎంతో సంతోషమన్నారు. ఈ ట్రస్ట్ ద్వారా పలు రకాల సేవా కార్యక్రమాలు ఇందులో భాగంగా నైపుణ్య అభివృద్ధి కేంద్రాలు, మొక్కలు పెంపకం, దివ్యాంగులకు ట్రై సైకిల్‌లు, ఉచిత వైద్యశిబిరాలు, లలితమ్మ కంటి వెలుగు,

మిగతా 8లో




# తెలుగు నేల గర్వించే నాయకుడు..చంద్రబాబు

- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం
- పలుమార్లు పడిలేచిన కెరటంగా సంచలనం
- సంక్షోభాల నుంచి ప్రపంచ స్థాయికి ఎదిగిన వైనం
- పాతాళానికి పడినా.. ఆకాశమే హద్దుగా ఎదిగే తత్వం
- ఎక్కడున్నా కింగ్ మేకర్ పాత్ర.. సీఎంగా టెక్నాలజీని కొత్త పుంతలు తొక్కించిన ఘనత.5,442 రోజులు సీఎంగా
- తొలిసారి ఉమ్మడి ఏపీ సీఎంగా బాధ్యతలు స్వీకరించి నేటికి 30 ఏళ్లు పూర్తి



5 లో




## తెలుగుయువత నగర అధ్యక్షులుగా గోకుల్ చౌదరి



**చిత్తూరుప్రతినిధి, మేజర్‌న్యూస్:** టీడీపీ చిత్తూరు నగర తెలుగు యువత అధ్యక్షులుగా గోకుల్ చౌదరి నియమితులయ్యారు. సోమవారం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ కార్యాలయంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు సీఆర్ రాజన్, అబ్జర్వర్లు శ్రీధర్ వర్మ, రెడ్డప్ప, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నూతనకమిటీని ప్రకటించారు. ఈ నూతన కమిటీలో చిత్తూరు తెలుగుయువత నగర అధ్యక్షులుగా గోకుల్ చౌదరిని నియమించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గోకుల్‌చౌదరి టిఎన్‌ఎస్‌ఎఫ్‌లో ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో పనిచేసి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నార న్నారు. తెలుగుదేశం పార్టీకి నూతన యువతను ప్రోత్సహించే నేపథ్యంలో గోకుల్ చౌదరిని తెలుగు యువత నగరఅధ్యక్షులు నియమించినట్లు తెలిపారు. నగర అధ్యక్షులుగా

మిగతా 8లో

## పీజీఆర్ఎస్ వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

## కాణిపాకంలో వృషభ వాహనంపై వరసిద్ధుని వైభవం

వివరాలు 8లో



## అలగనాధస్వామి దేవస్థానం చైర్మన్‌గా బత్తిన

**గూడూరు, మేజర్‌న్యూస్:** తూర్పు వీధి నందున్న శ్రీదేవి భూదేవి సమేత అలగనాధ స్వామి దేవస్థానం చైర్మన్‌గా బత్తిన సుధాకర్ బాధ్యతలు చేపట్టారు. సోమవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో ఎంఎల్‌ఏ డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. నూతన పాలక మండలి ప్రమాణస్వీకారం



కార్యక్రమం లో తెలుగుదేశం నాయకులుపులిమి శ్రీనివాసులు శీలం కిరణ్ కుమార్, బిల్లు చెంచురామయ్య, నెలబల్లి భాస్కర్ రెడ్డి, అబ్దుల్ రహీమ్ రవీంద్ర రెడ్డి, ప్రణీత్, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీశక్తి పీఠంలో క్షిప్ర గణపతి హెూమం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని రాయలచెరువులో వెలసియున్న శ్రీ శక్తిపీఠం



నందు సోమవారం గణపతి నవరాత్రుల ఉత్స వాలు 6వ రోజు, కుర్తాళం పీఠాధిపతి సిద్ధేశ్వ రానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీశక్తి పీఠాదీశ్వరి రమ్యా నందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగ రంగ వైభవముగా జరుగుతున్నాయి. శ్రీశక్తి గణపతికి విశేష ద్రవ్యములతో, పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం లక్ష మొదకాలతో నిర్వహిస్తున్న హెూమలలో భాగముగా ఆరవ రోజు 11,116 మోదకములతో క్షిప్ర గణపతి హెూమము నిర్వహించారు. సుమారు 2,500 మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అందరికీ అన్న ప్రసాద వితరణ చేయడము జరిగినది ఈ కార్యక్రమంలో శ్రీశక్తి పీఠం ఆలయ వ్యవస్థాపకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రేపటి నుంచి పవిత్రోత్సవాలు

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో బుధవారం నుంచి పవిత్ర ఉత్స వాలు నిర్వహించినట్లు ఆలయ ఈఓ బాపిరెడ్డి సోమవారం తెలిపారు. పవిత్రోత్సవాలు పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పవిత్రోత్సవాలు ఆదివారంతో ముగియనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా ఇంజనీరింగ్ విద్యార్థులకు ఓరియెంటేషన్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గొల్లపల్లి సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి ఏడాదికి సంబంధించిన ఇంజనీరింగ్ విద్యార్థుల కు సోమవారం పరిచయం, ఓరెంటేషన్ కార్య క్రమం నిర్వహించారు. సిద్దార్థ ఇంజనీరింగ్, యంబిఎ కళాశాలలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు గత కాన్ని రోజులుగా



ఓరియంటేషన్, పరిచయం జరుగుతుంది. ఇందులో భాగంగా ప్లేస్మెంట్, ట్రైనింగ్ సెల్ ఆధ్వర్యంలో కౌటల్య ఇన్స్టిట్యూట్ సంస్థచే ఉద్యోగ సామర్థ్య నైపుణ్యాలు, లైఫ్ స్కిల్స్ పై శిక్షణను ఇచ్చారు. ఇందులో కౌటల్య డైరెక్టర్ శ్రీధర్, సీనియర్ మేనేజర్ ఎన్ఎస్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజశేఖర్, వివిధ విభాగ అధిపతులు, మొదటి ఏడాది బీటెక్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే సమీక్ష

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం పంచాయతీరాజ్ అతిధి గృహంలో శ్రీకాళ



హస్తి పట్టణం మున్సిపల్ శాఖ అధికారులతో సమీక్ష సమా వేశం నిర్వహించి శ్రీకాళహస్తి పట్టణానికి సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి అనంతరం ప్రజలు నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగింది.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

**పాకాల మేజర్‌న్యూస్:** మండలంలోని కావలివారిపల్లెలో సోమవారం వితంతు కొత్త పెన్షన్ మునిరత్నయ్య చనిపోవడంతో ఆయన భార్య రోజులు అమ్మకు కొత్త పెన్షన్ మంజూర అయింది పెన్షన్ల డిస్ట్రిబ్యూషన్‌లో సింగల్‌విండో చైర్మన్ పాకాల క్రిష్ణమనేని సావిత్రి, సర్పంచ్



చెంగల్‌రాయుడు, మహేష్‌కుమార్, వేణు గోపాల్, ప్రభాకర్ నాయుడు తిమ్మయ్య, జగదీష్ కుమార్, సచి వాలయ సిబ్బంది గ్రామస్తులు తదితరు లు పాల్గొన్నారు.

## కాణిపాకంలో భక్తులను అలరించిన సాంస్కృతి కార్యక్రమాలు

**ఐరాల (మేజర్‌న్యూస్):** కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో ఈనెల 27వ తేది బుధవారం నుంచి జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం వృషభ వాహనం భక్తుల కాల క్షేపం నిమ్మితం ఉదయం 10 నుంచి 11 గంటల వరకు పెనుమూరు కు చెందిన వై విజయ లక్ష్మి వారిచే ప్రవచన, ఉదయం 11 నుంచి 12 గంటల వరకు చిత్తూరు తాటిమాకల పల్లి కి చెందిన బి.మునిరత్నం రెడ్డి, వారిచే భక్తి రంజని, ఉదయం 12 నుంచి మధ్యాహ్నం 1 గంటవరకు తిరుపతి కి చెందిన ఎన్. మైధిలి వారిచే భక్తి రంజని, మధ్యాహ్నం 1 నుంచి 2 గంటల వరకు కర్నూలుకు చెందిన. ఇ.రామకృష్ణ వరప్రసాద్ వారిచెబు భక్తి రంజని, మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు కాకినాడ జిల్లా రామారావు పేట కు చెందిన ఎన్. సి. హెచ్ లక్ష్మీ శాంతి, స్వర నర్తన సంగీత విద్యాలయం వారిచే కూచిపూడి, భరత నాట్యం, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తిరుపతి కిచెందిన ఎన్. సుమతి భాగవతారిణి చే హరికథ కాలక్షేపం , సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు శ్రీ కాళహస్తికి చెందిన ఎస్.కావ్యసింగ్ వారిచే భరత నాట్యం కూసిపూడి,




వంటి సాంస్కృతిక కార్యక్రమాలు పలువురు భక్తులు ను అలరించాయి. అలాగే సాయంత్రం 6 గంటలనుంచి రాత్రి 7 గంటల వరకు జాతీయ పరిశోధన శిక్షణ సంస్థ దక్షణ ప్రాంత కేంద్రం వారి ఆధ్వర్యంలో భరతనాట్యం కూసిపూడి, వంటి సంస్కృతి కార్యక్రమాలు, రాత్రి 7 నుంచి 8గంటల వరకు కూచిపూడి గ్రామం వారి టి.సాయి కృష్ణ, సత్యకృష్ణ కూచిపూడి కల బృందం వారిచే భరత నాట్యం కూచిపూడి, రాత్రి 8 గంటల నుంచి 9 గంటల వరకు తలారి రోజశ్రీ వారిచే భరతనాట్యం కూసిపూడి, రాత్రి 9 గంటల నుంచి





11 గంటల వరకు నెల్లూరుకి చెందిన జి.శినయ్య శ్రీ కళా నాట్య మండలి వారిచే నాటకము, రాత్రి 11 నుంచి 1 గంట వరకు బి.సుందర రామయ్య పరమేశ్వరి నాట్య మండలి వారిచే నాటకము, రాత్రి గ్రామోత్సవం సందర్భంగా ముత్తుకూరుకి చెందిన ఎ.మురళీ శివకోటి భజన బృదం వారిచే, బంగారు పాళ్యం మండలం నల్లంగాడు గ్రామానికి చెందిన బి.త్రిలోక రెడ్డి గోపాల్ కృష్ణా కోలాటం వారిచే కోలాటాలు, భజనలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టు కున్నాయి.

## చింతకొమ్మ విరిగి విద్యుత్ స్తంభం నేలకు ఒరగడంతో తప్పిన ప్రాణాపాయం

**చౌడేపల్లిరూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని శెట్టిపేట గ్రామపంచా యతీ తోటకూరపల్లి గ్రామం నందు తృటిలో తప్పిన ప్రమాదం. గ్రామస్తుల వివరాలు మేరకు గ్రామంలోని మలుపు వద్ద అప్పుడప్పుడు చింతకొమ్మలు విరిగి పడుతున్నాయని పక్కనే విద్యుత్ స్తంభాలు ఉన్నాయి. దీనిపైన ఎన్నోసార్లు ఫిర్యాదు చేసిన అధికారులు సరిగా పట్టించుకోవడం లేదు. సోమవారం ఉదయం వీచిన గాలికి






ఒకసారిగా చింతకొమ్మ విరిగి విద్యుత్ తీగలపై పడటంతో విద్యుత్ స్తంభం నేలకొరిగింది. విద్యుత్ తీగలు తెగి పెద్ద శబ్దంతో నేల మీద పడ్డాయి. చుట్టుపక్క కుటుంబాలు భయభ్రాంతులకు గురయ్యారు. అటుగా వెళుతున్న ద్విచక్ర వాహనాలు తృటిలో తప్పించుకున్నారు. ఇది విద్యుత్ శాఖ నిర్లక్ష్యమని గ్రామస్తులు వాపోతున్నారు. కావున సంబంధిత అధికారులు విద్యుత్ తీగపై గల చెట్లను ,కొమ్మలను ఎప్పటికప్పుడు తొలగించాలని వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్దించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేస్తాం : తిరుమలరెడ్డి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు అందజేస్తామని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి అన్నారు. సోమ వారం మండలంలోని వేపకుప్పం పంచాయతీ కూనేపల్లి ఏఏడబ్ల్యూ లో ఇంటింటా పింఛన్ల కార్యక్రమం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో అనర్హులు కూడా అంగవైకల్య ధ్రువీకరణ పత్రాలు పొంది బోగస్ పింఛన్లను పొందడంతో ప్రభుత్వం విచారణ చేసి అనర్హులను గుర్తించిందన్నారు. సెప్టెంబర్ నెలకు సంబంధించి ఒక్క పింఛను కూడా తొలగించకుండా అందరికీ ప్రభుత్వం పింఛన్లు పంపిణీ చేస్తున్నదని లబ్ధిదారులకు గుర్తు చేశారు. సింగిల్ విండో చైర్మన్ చేకూరి జనార్ధన్ చౌదరి మాట్లాడుతూ పింఛన్లు తొలగి స్తున్నారని దుష్ప్రచారాన్ని నమ్మొద్దు అని ప్రజలకు సూచించారు. టిడిపి అధికార ప్రతినిధి ఎన్ చిన్న బాబు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం తెలుగుదేశం ప్రభు త్వం కట్టుబడి ఉందని, ప్రభుత్వంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ప్రతి నెల ఒకటో తారీకున లబ్ధి దారులకు ప్రభుత్వ అధికారులచే ఇంటి వద్దనే అధికారులు పంపిణీ చేసేలా చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి, ఏపిఎం గురుమూర్తి, పంచాయతీ కార్యదర్శి సురేష్, తెలుగు దేశం పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జెడి జగన్ రాయల్, సి.వెంకటప్రసాద్, రావిళ్ల గిరి, మాజీ సర్పంచ్ రామ భద్ర, సుబ్రహ్మణ్యం, దొరస్వామి, గంగయ్య, నీలవర్ణం, చిన్నస్వామి రెడ్డి, కృష్ణారెడ్డి, గోపీ, స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## వైకాపా బలోపేతానికి కృషి... సుధాకర్ నాయుడు

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని వైకాపా బలోపేతానికి తనవంతు కృషి చేసి, సమర్థవంతంగా పనిచేస్తానని వైసీపీ వాకాడు మండల నూతన అధ్యక్షుడు ఏనుగు సుధాకర్ నాయుడు అన్నారు. సోమవారం వాకాడులో నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసితనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు సుధాకర్‌నాయుడు ప్రత్యేక అభినందనలు తెలిపారు. మండలంలోని వైకాపా నాయకులు సుధాకర్‌నాయుడుకి శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. పలువురు నాయకులు అభినందనలు తెలిపారు. సుధాకర్ నాయుడు మాట్లాడుతూ మండలంలోని అందర్నీ కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.



## ఉత్సాహంగా ఉపాధ్యాయుల క్రికెట్

**గూడూరు, మేజర్‌న్యూస్:** అంతర్ జిల్లా ఉపాధ్యాయుల క్రికెట్ పోటీలు జరుగుతున్నాయి. సోమవారం రెండవ రోజు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 5ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి టీచర్స్ క్రికెట్‌లీగ్ పోటీలు అల్లూరి ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియం నందు నిర్వహిస్తున్నారు. 01/09/2025 సోమవారం రెండవ రోజు మొదటి మ్యాచ్ గూడూరు మండలం, దక్కిలి మండలం మ్యాచ్‌ని టెన్నికాయిట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మయూరిశ్యామ్ యాదవ్ ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని ప్రగతి సేవా సంస్థను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చంద్రశేఖర్ కొండూరు రామరాజు రిటైర్డ్ హెడ్మాస్టర్ ప్రగతి సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఎంఆర్ పల్లిలో అన్నదానం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి ఎంఆర్‌పల్లి నందు వరసిద్ది వినాయక ఆలయం వద్ద వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా సోమవారం 6రోజు టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్‌రాయల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద 1000 మందికి పైగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ మన్నూరి సుగుణమ్మ పాల్గొనడం జరిగింది వారితోపాటు టీడీపీ నగర అధ్యక్షులు వట్టికుంట చిన్నబాబు, టిడిపి తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి మునిశేఖర్ రాయల్, బిరుదాల హనుమంత్ రెడ్డి వినాయక కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక భద్రత పింఛన్‌లు పంపిణీ

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని తుమ్మలగుంట గ్రామ పంచాయతీ నందు సోమవారం ఎన్‌టిఆర్‌భరోస సామాజిక భద్రతపెన్షన్ల పంపిణీ కార్యక్రమం తుమ్మలగుంట గ్రామ పంచాయతీ అధికారులు, సచివాలయం సిబ్బంది, పంపిణీ చేశారు. తుమ్మలగుంట టీడీపి రాష్ట్ర వాణిజ్య విభాగం ఆర్గనైజింగ్ సెక్రెటరీ బిరుదాల. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్‌భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం తద్వారా నిరుపేద వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, వికలాంగులకు పెన్షన్లు తీసేశారనే దుస్ప్రచారములకు ఎలాంటి అపోహలకు తావు లేకుండా అందరికి ఎన్‌టిఆర్ భరోస పెన్షన్ పంపిణీ చేసామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, యోగానంద రెడ్డి, మోహన్, వినయ్, విజయ్, మహిళ పోలీస్, ఎఎన్ఎం, కేశవులుశెట్టి, ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి, బి.తులసీరామి రెడ్డి, బి.సిద్దారెడ్డి, సుబ్రహ్మణ్యం, పి.జయచంద్రారెడ్డి, వెంకటేష్‌నాయుడు, మనోహర్ పాల్గొన్నారు.



## నూతన చట్టాలపై అవగాహన అవసరం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నేటి సమాజంలో యువతకు నూతన న్యాయ చట్టాలపై అవగాహనఅవసరమని ఎస్వియూ స్టూడెంట్ వెల్ఫేర్ డైరెక్టర్, ప్రొఫెసర్ బివి మురళీధర్ అన్నారు. నేషనల్‌లా స్టూడెంట్ అసోసియేషన్ మొదటి ఆవిర్భావ దినోత్సవం సోమవారం న్యూ బాలాజీ కాలనీలోని మేక్ పై బేబీ స్కూల్ హాల్ నందు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పి సుందర్ రాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ప్రొఫెసర్ బి వి మురళీధర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గొట్టి రాజేంద్ర హాజరై మాట్లాడారు. నీతి నిజాయితీ న్యాయం అనేది మన జీవితానికి మార్గదర్శకమని, ప్రస్తుత విద్యార్థులే రేపటి చట్టాలను తయారు చేసే నాయకులు కావాలని పిలుపునిచ్చారు. వ్యవస్థాపక అధ్యక్షులు సుందరరాజు రాష్ట్రవ్యాప్తంగా కోర్టుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించి జ్ఞాపకం అందజేశారు. ఇందులో ఎన్ఎల్ఎస్ఎ ప్రధాన కార్యదర్శి మోహన్, కార్యదర్శి ఉత్తరాది విజయ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు హరి ప్రసాద్ నాయక్, నాయకులు ప్రకాశం, యోగేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



## క్వాంటమ్ టెక్నాలజీతో రాణించాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రస్తుతం క్వాంటమ్ టెక్నాలజీ నడుస్తున్నదని, ఇందుకు అనుగుణంగా అందరూ ఈ టెక్నాలజీని నేర్చుకుని నూతనఅప్లికేషన్లు పెట్టడానికి కృషి చేయాలని అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ చిత్ర సేన్‌జెన పిలుపునిచ్చారు. కరకంబాడి రోడ్‌లోని శ్రీరామఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం ఫ్యాకల్టీ డెవలప్మెంట్ సెంటర్, జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ వర్సిటీ అనంతపురం సంయుక్త ఆధ్వర్యంలో సౌజన్యంతో ఇంట్రడక్షన్ టు క్వాంటమ్ టెక్నాలజీస్, అప్లికేషన్స్ అనేఅంశం మీద ఐదురోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంను సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. అనంతరం కళాశాల డైరెక్టర్ మన్నెం. అరవింద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి ప్రోగ్రామ్స్ నుంచి ఉపాధ్యాయులు కొత్త టెక్నాలజీని నేర్చుకొని వాటిని విద్యార్థులకు నేర్పుతూ నూతన పరిశోధనలు చేపట్టాలని కోరారు. ప్రోగ్రాం కన్వీనర్ డా.ఎ.మునిశంకర్ మాట్లాడుతూ ఈ ప్రోగ్రాం 5వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రోగ్రాం నిర్వహించటానికి అవకాశం ఇచ్చిన ఎఫ్‌డిసి, జె.ఎన్.టి.యూ కళాశాల యాజమాన్యంకి కృతజ్ఞతలు తెలిపారు. వివిధ కళాశాల నుంచి 50 మంది అధ్యాపకులు పరిశోధన విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి, సెక్రటరీ మన్నెం రామసుబ్బారెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.





## సాయి నగర్ సమస్యలపై స్పందించండి

### సాయి నగర్ సర్పంచ్ డి.వి రమణ విజ్ఞప్తి

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలంలోని సాయినగర్ గ్రామపంచాయతీలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను సాయినగర్ సర్పంచ్ 2.2 రమణ సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా పలు సమస్యలను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. మొదటగా జిల్లా జాయింట్ కలెక్టర్ తో సాయి నగర్, లింగేశ్వర్ నగర్ పంచాయితీలో శ్రీ స్వామి హతి రాంజీ మఠం భూముల్లో 40సంవత్సరాలుగా నివాసం ఉంటున్న వారి ఇండ్ల రెగలైజేషన్ గురించి ఇటీవల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, చంద్రగిరి ఎమ్మెల్యే శ్ పులివర్తి నాని ఆదేశాల ప్రకారం వెంటనే సమస్య పరిష్కారము చేయవలసిందిగా కోరారు. తదుపరి జిల్లా పంచాయతీ అధికారి సుశీల దేవి, జిల్లా రిజిస్ట్రార్ ను కలిసి పంచాయతీలకు రావలసిన 15 ఫైనాన్స్ , రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ సర్ ఛార్జ్ నిధులు మంజూరును వెంటనే ఆయా పంచాయతీలకు జమ చేయవలసిందిగా కోరారు. మరో వారం పది రోజుల్లో సదరు నిధులు విడుదల కానున్నాయని డి.పి.ఓ వారు తెలిపారు. గ్రామపంచాయతీలో అనంతరం జిల్లా పోలీస్ సూపరింటెంట్ కార్యాలయంలో అధికారులను కలిసి గ్రామంలో రాత్రి గస్తీలను ఏర్పాటు శాంతి భద్రత లు కాపాడవలసిందిగా కోరారు.

## నేత్రదానం చేయండి.. ఇద్దరు అంధులకు చూపునివ్వండి

### జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** వైద్య ఆరోగ్యశాఖ నిర్వహిస్తున్న జాతీయ అంధత్వ నివారణ దృష్టిలోప నివారణ కార్యక్రమం కింద లితరోజు ఉదయం నేత్రదానం పక్షోత్సవాల బ్యానర్‌ను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేత్రదానంపై ప్రజల అవగాహన నిమిత్తమై ఆగస్టు నెల 25వ తేదీ నుంచి ఈనెల 8వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు జరుపబడునని నేత్రదానం చేయండి, ఇద్దరూ అందులకు చూపు నివ్వండి అనే నినాదంతో "ముందుకెళ్లడం జరుగుతుందన్నారు. మీ మరణానంతరం మీ కళ్ళు నశించిపోకూడదు, నీ కళ్ళను అందులకు చూపు నిమిత్తమై ముందస్తుగా మరణానంతరం దానం చేయండి. మీరు మరణించిన తర్వాత 6 నుంచి 8 గంటల వరకు మీ నేత్రాలు తీసుకొనబడును. మీ నేతలు ఇద్దరూ కార్నియా అందులకు చూపునిచ్చును. కావున నేత్రదానం కుటుంబం బాధ్యతగా పాటించవలెను. నేత్రదానం పవిత్రమైన బాధ్యతగా పాటించాలి. నేత్రదాన దాతలకు, నేత్ర గ్రహీతలకు వెలకట్ట రాదనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి, డిసిహెచ్ఎస్ డా.పద్మాంజలి, జిల్లా అంధత్వ నివారణ అధికారి డా.అర్పిత, పారామెడికల్ ఆప్తమిక్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## గూడూరు జిల్లా అనే ప్రస్తావనను కొట్టిపారేసిన నేదురుమల్లి

**వాకాడు, మేజర్‌న్యూస్:** కేంద్ర,రాష్ట్ర బృందాల కమిటీ లేకుండానే, ప్రజాభిప్రాయ సేకరణ జరగకుండానే కొత్తగా గూడూరు జిల్లా అనేది పేపర్ వార్త అని వైఎస్ఆర్‌సిపి వెంకటగిరి నియోజకవర్గ ఇంచార్జ్ నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి కొట్టిపారేశారు. వాకాడులోని నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏ విషయంలోను మాట మీద నిలబడరని, చెప్పిన విధంగా చేసిన దాఖలు లేవని విమర్శించారు. కూటమి ప్రభుత్వం చెప్పింది చెప్పిన విధంగా వైకాపా నాయకులపై అక్రమ కేసులు పెట్టడంలో సమర్థవంతంగా పనిచేస్తుందని విమర్శించారు. కూటమి ప్రభుత్వ చర్యలను వైఎస్ఆర్‌సిపి నాయకత్వం సమర్థవంతంగా ఎదుర్కొంటున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వానికి సరైన సమయంలో ప్రజలే సరైన రీతిలో బుద్ధి చెబుతారని ఆ సమయం వచ్చే రోజు కోసం వైకాపా ఎదురు చూస్తుందన్నారు. రాష్ట్రంలో వైకాపా నాయకులు మీద కూటమి ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెడతారో పెట్టుకోండి, న్యాయస్థానాల మీద మాకు నమ్మకం ఉందన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వాకాడు మండల శాఖ కార్యవర్గంను నియమించినందు కు జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. వాకాడు మండల నూతన కార్యవర్గ కమిటీ నాయకులను ఆయన అభినం దించారు. కూటమి ప్రభుత్వం ఉందని భయపడకుండా ప్రజలకి అందుబాటులో ఉండాలని వైకాపా నాయకులకు రామ్‌కుమార్ రెడ్డి ఆదేశించారు. వైకాపా పార్టీ బలోపేతానికి ఇప్పటినుంచి కృషి చేయాలని నూతన కార్యవర్గం కు సూచించారు. ఈ సమావేశంలో వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కొడవలూరు. దామోదర్ రెడ్డి, వాకాడు మండలకన్వీనర్ ఏనుగు సుధాకర్ నాయుడు, మాజీ ఎంపీపీ దువ్వూరు మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ సిద్ధారెడ్డి మధుసూదన్ రెడ్డి, సర్పంచి విజయ్ రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు వెంకట రమణయ్య, సర్పంచ్ వెంకట రత్నమ్మ, ఉప సర్పంచులు పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి, వెంకటరత్నం, నాయకులు నాగూర్ రెడ్డి, రవి శేఖర్ రెడ్డి, మారు బోయిన రత్నయ్య, నల్ల రెడ్డి మధుసూదన్ రెడ్డి, శ్రీధర్, వాకాటి రవికుమార్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# గంగమ్మ దేవాలయ నిర్మాణానికి భూమి పూజ



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** చిత్తూరు నగర పాలక సంస్థ పరిధి లోని 22వ వార్డు తేనబండ పరిధిలో శ్రీనివాసపురంలో గంగమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి సోమవారం ఉదయం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ భూమి పూజ నిర్వహించారు. శాస్త్రోక్తంగా పూజలు చేశారు. ఆలయ నిర్మాణానికి తనవంతుగా రూ.లక్ష నగదును విరాళంగా గ్రామస్తులకు అందించారు. సోమవారం ఎమ్మెల్యే 22వ వార్డులో పర్యటించారు. స్థానిక మహిళలతో మాట్లాడి వారి సమస్యలు అడుగు తెలుసుకున్నారు. తేనెబండ భజనగుడి వద్ద రోడ్డు సౌకర్యం లేకపోవడంతో గత కొన్ని ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నట్లు మహిళలు చెప్పడంతో మూడు రోజుల్లో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా తేనెబండలోని ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. స్థానిక నాయకులు ఎమ్మెల్యే వారిని పూలమాలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, స్థానిక నాయకులు గంగాధర్, పచ్చయప్ప, దేవ తదితరులు పాల్గొన్నారు.

# 7వ తేదిన వీఐపీ దర్శన సిఫార్సు లేఖల స్వీకరణ రద్దు

తిరుమల, మేజర్ న్యూస్: సెప్టెంబర్ 7వ తేదిన చంద్రగ్రహణం కారణంగా సాయంత్రం 3.30 గంటల నుండి 8వ తేది ఉదయం 3 గంటల వరకు శ్రీవారి ఆలయాన్ని మూసివేయనున్న విషయం విదితమే. ఈ కారణంగా సెప్టెంబర్ 8వ తారీఖు దర్శనం కొరకు 7వ తేది వీఐపీ సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. 8వ తేది నేరుగా వచ్చే ప్రోటోకాల్ ప్రముఖులను మాత్రమే వీఐపీ బ్రేక్ దర్శనాలకు అనుమతించనున్నారు. అదేవిధంగా 7వ తేదిన శ్రీవాణి ఆఫ్ లైన్ దర్శనాల సమయాన్ని మధ్యాహ్నం 1 గంటకు మార్పు చేయడం జరిగింది. కాగా సెప్టెంబర్ 16వ తేదిన శ్రీవారి ఆలయంలో నిర్వహించనున్న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కారణంగా సెప్టెంబర్ 15వ తేదిన వీఐపీ సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సహకరించాల్సిందిగా భక్తులకు టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.

# టీటీడీకి టాటా ఏస్ వాహనం



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుపతికి చెందిన టాటా మోటార్స్ వరలక్ష్మీ ఆటో మొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ టీటీడీకి రూ.5.06 లక్షలు విలువైన టాటా ఏస్ ప్రో వాహనాన్ని విరాళంగా అందించింది. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులు శ్రీవారి ఆలయం ఎదురుగా వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ పేష్కార్ రామ కృష్ణకు తాళాలను అందజేశారు.

# 11వ క్లస్టర్ పరిధిలో కొనసాగిన పెన్షన్ పంపిణీ

**కుప్పం, మేజర్‌న్యూస్ :** సీఎం చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు, ఆదేశాల మేరకు, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్. మునిరత్నం, కెపిఎం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు సూచనలతో కుప్పం నియోజకవర్గ పరిధిలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1వ తేదీ ఉదయం ప్రారంభమైన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్వయంగా కెపిఎం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు పాల్గొని లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పెన్షన్లు అందజేశారు. నాయకులు మాట్లాడుతూ పేదల పట్ల చిత్తశుద్ధితో సీఎం చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన పెన్షన్ పథకం వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తోడ్పడుతూ వారి జీవితాలకు అండగా నిలుస్తోందని అన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను మరింత పారదర్శకంగా, ప్రతి ఇంటికి చేరేలా అమలు చేస్తోందని తెలిపారు. లబ్ధిదారులు తమ ఇళ్ల వద్దకే వచ్చి పెన్షన్ అందజేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. "ప్రభుత్వం పేదల బాటలో ఉందని ఈ కార్యక్రమమే నిరూపిస్తోంది" అని వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పెన్షన్లు పంపిణీ చేయడమే కాకుండా, ప్రజల సమస్యలు విని వాటిని పరిష్కరించే దిశగా అధికారులకు సూచనలు కూడా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ అధ్యక్షులు సత్యేంద్ర శేఖర్, నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు బెండనకుప్పం బాబు, 11వ కో క్లస్టర్ ఇంచార్జి తిరుమగళ్, యూనిట్ ఇంచార్జీలు నభి, డీకేపల్లి మణి, ముకేష్, కో ఇంచార్జీలు వేలు, రవి, పార్టీ అధ్యక్షులు అల్లా బకాష్, సాయి, ఇర్ఫాన్, బూత్ ఇంచార్జీలు గని, మోహన్, మణి, ఎస్టీ సెల్ అధ్యక్షులు నాగభూషణం, 9వ వార్డు తెలుగు మహిళా అధ్యక్షురాలు సహనాజ్, కౌన్సిలర్ అభ్యర్థి నాగభూషణం, డీకేపల్లి మాజీ వైస్ ప్రెసిడెంట్ టి.కె. సోమశేఖర్, మాజీ ఎంపీటీసీ కృష్ణన్, నాయకులు అంజద్, అస్లాం, ఫారూఖ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**- చిత్తూరు నియోజకవర్గ తెదేపా ప్రధాన, అనుబంధ కమిటీల ప్రకటన**
**- ప్రత్యర్థుల నిందలు, కుట్రలను సోషల్ మీడియా వేదికగా తిప్పికొట్టాలి**
**- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పిలుపు**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ప్రధాన, అనుబంధ కమిటీల కార్యవర్గాలను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సోమవారం పార్టీ ఎన్నికల పరిశీలకుల సమక్షంలో ప్రకటించారు. చిత్తూరు లక్ష్మీ నగర్ కాలనీలోని ఎమ్మెల్యే వారి కార్యాలయం ప్రజాదర్బార్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. పార్టీ సీనియర్ నాయకులు, ఇతర కమిటీ సభ్యుల చర్చల అనంతరం చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని గుడిపాల, చిత్తూరు రూరల్ మండలం, చిత్తూరు నగర పాలక తెదేపా ప్రధాన, అనుబంధ కమిటీలను ఏకగ్రీవంగా ప్రకటించారు. నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు రాంప్రసాద్ రెడ్డి, శ్రీధర్ వర్మ, రెడ్డప్ప, గిరినాయుడు హాజరయ్యారు. గుడిపాల మండల అధ్యక్షుడిగా సుబ్బానాయుడు, ప్రధాన కార్యదర్శిగా బాలసుబ్రమణ్యం, ఇతర కమిటీ సభ్యులను ప్రకటించారు. గుడిపాల మండలానికి సంబంధించి మరో ఎనిమిది అనుబంధ కమిటీలను ఏర్పాటు చేశారు. చిత్తూరు రూరల్ మండల అధ్యక్షుడిగా రఘు, ప్రధాన కార్యదర్శిగా స్వామినాథన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చిత్త రూరల్ సంబంధించి మరో 11 అనుబంధ కమిటీలను ప్రకటించారు. చిత్తూరు నగరపాలక సంస్థ తెదేపా అధ్యక్షుడుగా నరేష్, ఉపాధ్యక్షులుగా వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా పచ్చయ్యప్ప, యువత అధ్యక్షుడిగా గోకుల్, తెలుగు మహిళా అధ్యక్షులుగా నళినీ తీరుకుమరన్, మరో ఏడు అనుబంధ కమిటీలను ప్రకటించారు. సమావేశంలో లిఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్‌లి మాట్లాడుతూ పార్టీలో కష్టపడే వారికి ఎప్పుడూ తగిన గుర్తింపు ఉంటుందని, పార్టీ కమిటీల్లో వీలైనంతమందికి స్థానం కల్పించామని.. పదవులు రాని వారు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదన్నారు. ఇంకా రాష్ట్ర, జిల్లా స్థాయిలో పదవులు భర్తీ చేయాల్సి ఉందని, అందులో అవకాశం కల్పిస్తామన్నారు. ప్రస్తుతం పదవులు పొందిన వారు.. అందర్నీ కలుపుకొని ముందుకు వెళ్లాలని, పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజలకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలన్నారు. ప్రధానంగా సామాజిక మాధ్యమాల వేదికగా ప్రత్యర్థులు చేసే ఆరోపణలు, కుట్రలు, విమర్శలను గట్టిగా ఎదుర్కొని తిప్పి కొట్టాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో ప్రతి ఒక్కరు చురుగ్గా ఉండాలన్నారు. ప్రధానంగా తెలుగు యువత, ఐటిడిపి భాగాలు సోషల్ మీడియాలో క్రియాశీలంగా ఉండి ఎప్పటికప్పుడు విమర్శలను తిప్పి కొట్టడంతో పాటు, పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పదవులు పొందిన వారి పనితీరు సక్రమంగా లేని పక్షంలో ఆరు నెలల తర్వాత తిరిగి సమక్షిస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు క్రమశిక్షణకు మారుపేరని, అదే బాటలో అందరూ నడవాలన్నారు. సమావేశంలో తెదేపా పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు సీఆర్ రాజన్, మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, సురేంద్ర కుమార్, క్లస్టర్, డివిజన్ ఇన్చార్జిలు, వివిధ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.



# మాజీ డిప్యూటీ సీఎం జైలుకెళ్లడం తథ్యం–ఎమ్మెల్యే థామస్ జోష్యం

**- మద్యం కుంభకోణంలో భారీ అవనీతి**
**- సిట్ అధికారుల కాళ్లు పట్టుకున్న నారాయణస్వామి**
**- చట్టం తన పని తాను చేసుకుంటుందన్న ఎమ్మెల్యే థామస్**
**- మాజీ డిప్యూటీ సీఎంగా నారాయణస్వామి ప్రజలకు చేసింది ఏమీ లేదు**

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి త్వరలో జైలుకెళ్లడం తథ్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ జోష్యం పలికారు. సోమవారం వెదురుకుప్పం మండలంలోని ధర్మా చెరువులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి మద్యం కుంభకోణంలో కూరుకుపోయారని, త్వరలోనే జైలుకెళ్లడం ఖాయమన్నారు. సిట్ అధికారులు నారాయణస్వామి ఇంటికి వచ్చి మద్యం కుంభకోణం పై పలు ప్రశ్నలు అడిగారని, చేయునది లేక సిట్ అధికారుల కాళ్లపై పడి ప్రాధేయపడినట్లు చెప్పారు. చివరకు సిట్ అధికారులు నారాయణస్వామి సెల్ ఫోన్ సైతం సీజ్ చేసి తీసుకువెళ్లిపోయారన్నారు. అవినీతికి పాల్పడినందుకే నారాయణస్వామి అధికారుల కాళ్లపై పడ్డారని, దీనిపై గంగాధర నెల్లూరు నియోజకవర్గ ప్రజలకు ఏమి సమాధానం చెప్పగలరని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఇక ఆయనకు జైలు జీవితం తప్పదు అన్నారు.



పదేళ్ల కాలంలో గంగాధర నెల్లూరు ను అభివృద్ధి పరచకుండా తమ స్వలాభాల కోసం ఎమ్మెల్యే మరియు డిప్యూటీ సీఎం పదవులను అడ్డుపెట్టుకుని సంపాదించుకున్నారని మండిపడ్డారు. నారాయణస్వామి పదవిలో ఉన్నప్పుడు ఇంటికి వెళ్లిన వారి పట్ల వ్యంగంగా వ్యవహరించేవాడని విమర్శించారు. ఎవరైనా నారాయణస్వామి లెటర్ కావాలంటే ఏదో ఒక వస్తువు ఎత్తుకెళ్లి ఇచ్చేవారని, అటువంటి దౌర్భాగ్యం నుండి మనం బయటపడ్డామని ఎమ్మెల్యే వివరించారు. తనను పనుల నిమిత్తం ఎప్పుడైనా సంప్రదించవచ్చునని, లేక వాట్సప్ ద్వారా తెలియపరిచిన స్పందిస్తానని ఎమ్మెల్యే థామస్ అన్నారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో నారాయణస్వామి ఓటమి చెందడంతో జీర్ణించుకోలేక కులాల మధ్య చిచ్చు పెట్టే ధోరణితో ఉన్నారని, అటువంటి విధానాలను విడనాడాలని, లేనిచో తగిన రీతిలో తగిన విధంగా ప్రజలు బుద్ధి చెప్ప నున్నారని అన్నారు. నారాయణ స్వామికి వయసు మీద పడడంతో మతి చలించిపోయిఏదోదో మాట్లాడుతున్నారని, నియోజకవర్గ ప్రజలు ఆ మాటలను పట్టించుకునే స్థితిలో లేరన్నారు. తాను యువకుడునని, గంగాధర్ నెల్లూరు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి బాటలో నడిపించడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు వివరించారు. ఏడాది కాలంలోనే కుప్పం తర్వాత గంగాధర నెల్లూరు నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడుస్తోందని, దీనిని నారాయణస్వామి గుర్తించుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. నారాయణస్వామి లేనిపోని మాటలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఇటువంటి ధోరణిని విడనాడి ఇంటికి పరిమితమై ప్రార్థనలు చేసుకుంటూ శేష జీవితాన్ని గడిపితే బాగుంటుందని ఎమ్మెల్యే హితవు పలికారు. లేనిపోని మాటలు సృష్టించి రాజకీయం చేయదలిస్తే నారాయణస్వామిని ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. సమావేశంలో టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

# కాణిపాక వినాయకునికి పట్టు వస్త్రాల సమర్పణ

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీకాళహస్తీశ్వర ఆలయం నుంచి సోమవారం పట్టు వస్త్రాల సమర్పణం కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఆలయ ఈవో బాపిరెడ్డి, ఆలయ అధికారులు, వేద పండితులు శ్రీకాళహస్తి నుంచి పట్టు వస్త్రాలను కాణిపాకం తీసుకెళ్లి అక్కడి ఆలయ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఏటా వరసిద్ధి వినాయకుని బ్రహ్మోత్సవాలకు శ్రీకాళహస్తి నుంచి పట్టు వస్త్రాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తున్నట్లు పేర్కొన్నారు ఇందులో భాగంగా స్వామివారికి పట్టు వస్త్రాలను ఈ ఏడాది తాము సమర్పించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు.



# తెలుగు నేల గర్వించే నాయకుడు చంద్రబాబు

- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం
- పలుమార్లు పడిలేచిన కెరటంగా సంచలనం
- సంక్షోభాల నుంచి ప్రపంచ స్థాయికి ఎదిగిన వైనం
- పాతాళానికి పడినా.. ఆకాశమే హద్దుగా ఎదిగే తత్వం
- ఎక్కడున్నా కింగ్ మేకర్ పాత్ర.. సీఎంగా టెక్నాలజీని కొత్త పుంతలు తొక్కించిన ఘనత. 5,442 రోజులు సీఎంగా
- తొలిసారి ఉమ్మడి ఏపీ సీఎంగా బాధ్యతలు స్వీకరించి నేటికి 30 ఏళ్లు పూర్తి







**కుప్పం, మేజర్‌న్యూస్:** తెలుగు నేలపై సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నేతలు ఎందరో ఉండొచ్చు.. కానీ, దీర్ఘ కాలం రాజకీయాల్లో కొనసాగుతూ.. ముఖ్యమంత్రిగా కూడా రికార్డులు సృష్టించిన నేత ప్రస్తుత నవ్యాంధ్ర సీఎం నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న చంద్రబాబు ఇప్పుడు తన రాజకీయ జీవితంలో మరో కీలక మైలు రాయిని చేరుకున్నారు. సీబీఎన్ మొదటిసారిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి నేటికి 30 ఏళ్లు పూర్తి చేసుకుంటున్నారు.. ఆయన 1995 సెప్టెంబర్ 1వ తేదీన తొలిసారిగా ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర సీఎంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సుదీర్ఘ నాలుగున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో అనేక ఒడిదుడుకులను ఎత్తుపల్లాలను చూసిన ఆయన ఎన్నో ఎదుర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పదవి స్వీకరించి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కుప్పం టిడిపి కార్యాలయంలో ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి.ఎస్ మునిరత్నం ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ పాలక మండలి సభ్యులు శాంతారామ్, మునిసిపల్ టిడిపి అధ్యక్షులు రాజ్ కుమార్, మండల టిడిపి అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, ఏఎంసి చైర్మన్ మునిరాజు, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, కడ సలహా మండలి సభ్యులు సుగుణమ్మ, మాజీ ఏఎంసి చైర్మన్ సత్యేంద్ర శేఖర్, మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, నాయకులు కాణిపాకం వెంకటేష్, కౌన్సిలర్ జగదీశ్, యూనిట్ ఇంచార్జి ముకేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు గత మూడు దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో తీసుకెళ్లడానికి దిశానిర్దేశం చేస్తూ, రైతు, కూలీ, విద్యార్థి, మహిళ, యువత, ప్రతి వర్గం అభ్యున్నతి సాధించేలా విధానాలు అమలు చేశారన్నారు. ఐటి రంగం అభివృద్ధికి, మౌలిక వసతుల విస్తరణలో ఆయన చేసిన కృషి భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. కుప్పం నియోజకవర్గానికి ఆయన ఇచ్చిన ప్రాధాన్యం, నీటిపారుదల ప్రాజెక్టులు, విద్యాసంస్థల అభివృద్ధి వంటి అనేక రంగాల్లో చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. నాయకులు మరింతగా, పార్టీ శ్రేణులు ఐక్యంగా కృషి చేసి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి కట్టుబడి ఉన్నామన్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి, ఆనందోత్సవాలు జరుపుకున్నారు.

**మహిళల కోసం డ్వాక్రా.. పేదల కోసం వెలుగు:** ప్రభుత్వాలు ఎన్ని పథకాలను ప్రవేశపెట్టినా వాటి ద్వారా సమాజంలో అందరినీ ఆర్థికంగా ఆదుకోవడం అసాధ్యం. స్వయంపోషకత్వమే దానికి పరిష్కారం. ఈ ఆలోచనతోనే చంద్రబాబు 'డెవల్‌పమెంట్ ఆఫ్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ ఇన్ రూరల్ ఏరియాస్ (డ్వాక్రా)' పేరుతో మహిళా స్వయంసహాయక సంఘాలను ప్రవేశపెట్టారు. ఇవి అత్యుత్తమ ఫలితాలను ఇచ్చాయి. నేటికీ ఇస్తూనే ఉన్నాయి. పేదరిక నిర్మూలన కోసం చేపట్టిన కార్యక్రమాల్లో మంచి ఫలితాలు ఇచ్చిన పథకాల్లో 'వెలుగు' మరొకటి. ఈ పథకంవల్ల చంద్రబాబు తొలిదశ పాలనలో గ్రామీణ పేదరిక నిష్పత్తి జాతీయ స్థాయి కన్నా అనేక రాష్ట్రాల కన్నా ఏపీలో చాలా తక్కువగా నమోదైంది.

**ప్రతికూలతలను అధిగమించి సుపరిపాలన...**

చంద్రబాబు 1999లో రెండోసారి ముఖ్యమంత్రి అయిన తర్వాత వరుసగా మూడేళ్లు రాష్ట్రాన్ని కరువు వెంటాడింది. మరోవైపు విద్యుత్ సంస్కరణల కారణంగా కరెంటు చార్జీల పెంపుతో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు వెల్లువెత్తాయి. ఈ ప్రతికూలతల నడుమే సుపరిపాలన దిశగా చంద్రబాబు అడుగులు వేశారు. గతంలో ఎవరూ చేయని విధంగా రైతుల శ్రమకు తగిన గుర్తింపు తేవడానికి ప్రయత్నించిన తొలి ముఖ్యమంత్రి చంద్రబాబు. ఆ ప్రయత్న ఫలితమే రైతు బజార్లు. దళారుల ప్రమేయానికి అడ్డుకట్ట వేసి.. రైతులు తాము పండించిన కూరగాయలను ప్రజలకు నేరుగా విక్రయించేందుకు వీటిని ఏర్పాటు చేశారు. ఈ ఆలోచన, అమలు విజయవంతమయ్యాయి.

**5,442 రోజులు సీఎంగా...**

1995 సెప్టెంబరు 1న చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఇది జరిగి సోమవారానికి 30 ఏళ్లు పూర్తవుతుంది. ఆయన ఇప్పటికి 5,442 రోజుల పాటు సీఎంగా పనిచేసి నేడు 5,443వ రోజుకు అడుగుపెడుతున్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు పంపిణీ : నెలవల

- పెళ్లకూరులో పింఛన్ పంపిణి చేసిన ఎమ్మెల్యే
- ఆనందంతో హర్షం వ్యక్తం చేసిన పింఛన్ దారులు



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు పంపిణి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ్ శ్రీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు పెళ్లకూరు దళిత వాడ నందు పింఛన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే విజయ్ శ్రీ, సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమం దిశగా అడుగులు వేస్తున్నారని తెలిపారు. పెళ్లకూరు పంచాయతీ నందు రానున్న రోజుల్లో డ్రైనేజి కాలవలు, శ్మశాన వాటికకు దారులు ఏర్పాటు చేస్తామని వారు పేర్కొన్నారు. అదేవిదంగా సీయం చంద్రబాబు బాబు నాయుడు ఎన్నికల ముందు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలులో భాగంగా స్త్రీ శక్తి పథకం అమలు చేసారని మహిళలు అందరూ ఉచితంగా బస్సు ప్రయాణాన్ని వినియోగించుకోవాలని తెలియచేసారు.గత ప్రభుత్వంలో పింఛన్లు పెంచుతామని ప్రజలను మోసం చేసారాని కాని ఈ కూటమి ప్రభుత్వంలో పింఛన్లు ఏకదాటిగా పెంచి అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే పింఛన్ దారులకు పింఛన్ ను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రమీల రాణి,మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళి కృష్ణా రెడ్డి, నాయకులు పేరం రమేష్ నాయుడు, దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి,కండమూడీ శివకుమార్,మదన్ మోహన్ నాయుడు,వేలూరు హరి నాయుడు,కెవి నాయుడు,నేలవల్లి సిద్దులయ్య నాయుడు, ప్రసాద్ రెడ్డి, పునబాక పోలయ్య,తాళ్ల యుగంధర్ గౌడ్,కన్నలి వాసు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన

- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పంపిణీ చేశారు. సోమవారం ఉదయం చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో 22వ వార్డు తేనబండ, శ్రీనివాసపురం పరిధిలో లబ్దిదారులకు పింఛను సొమ్మును అందించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛన్లను ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలి-ఎమ్మెల్యే థామస్

- వృద్ధాప్యంలో పింఛన్లు తోడ్పాటు నిస్తాయి
- ధర్మా చెరువులో పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే, విప్ డాక్టర్ వి ఎం థామస్ అన్నారు. సోమవారం మండలంలోని ధర్మా చెరువు గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులను, వితంతువులను, వృద్ధులను, ఇతర వ్యాధిగ్రస్తులను ఆదుకోవడానికి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని ఆయన అన్నారు. దీంతో అన్ని రకాల పింఛనుదారులు ఇతరులపై ఆధారపడకుండా ప్రభుత్వం అందించే పింఛన్లు జీవన ప్రమాణాలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ఆయన అన్నారు. ప్రతి మహిళ తమ కుటుంబంలో తమ పిల్లలను బాగా చదివించి ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా చూడాలన్నారు. దీనికి ప్రభుత్వం ఎంతో తోడ్పాటును ఇస్తుందన్నారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో పరిశ్రమలను ఏర్పాటు చేపించి, నిరుద్యోగులకు ఉద్యోగ భద్రతను కల్పించాలన్నదే తమ లక్ష్యం అన్నారు. తాను వైద్య వృత్తిలో రాణిస్తున్నప్పటికీ తమ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్న తపనతో రాజకీయాల్లోకి వచ్చానని, మీ ఆదరాభిమానాలు తమపై మెండుగా ఉండడంతో రెట్టింపు ఉత్సాహంతో నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడనున్నట్లు తెలియజేశారు. సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ప్రజలకు ఉపయోగపడే సూపర్ సిక్స్ పథకాలపై వాగ్దానం చేసి ప్రభుత్వం అధికారం చేపట్టగానే సూపర్ సిక్స్ పథకాలను అమలుపరచి సూపర్ హిట్ అనిపించుకుందన్నారు.

**ధర్మా చెరువులో ఎమ్మెల్యేకు బ్రహ్మరథం:** పింఛన్ల కార్యక్రమానికి హాజరైన ప్రభుత్వ విప్ డాక్టర్ వి ఎం థామస్ కు మహిళలు, ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. తెలుగుదేశం పార్టీ అభిమానులు ఎమ్మెల్యేను పూలమాలలతో ముంచేత్తారు. ధర్మా చెరువు గ్రామంలోని వికలాంగులకు ఎమ్మెల్యే థామస్ వారి వద్దకు వెళ్లి స్వయంగా పింఛన్లను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో పురుషోత్తం, తహసిల్దారు బాబు ఏపీ మాల కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్,, ఏపీఎం పరశురామిరెడ్డి, చవట గుంట సింగిల్ విండో అధ్యక్షులు బోడి రెడ్డి సుధాకర్ రెడ్డి, దేవళం పేట సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియం కరస్పాండెంట్ గుణశేఖర్,వెదురు కుప్పం టిడిపి మాజీ మండల అధ్యక్షుడు మోహన్ మురళి, పచ్చికాపలం క్లస్ట ఇంచార్జ్ చంగల్రాయిరెడ్డి, శ్రీరంగరాజపురం టిడిపి మండల అధ్యక్షుడు జయశంకర్ నాయుడు, స్వామి దాసు, చవటగుంట సింగిల్ విండో డైరెక్టర్ మనోహర్ నాయుడు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి ముని చంద్రారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ బి.ఎం రవి, టిడిపి నాయకులు రాజశేఖర్ రాజు, భాస్కర్, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి యతిస్వర నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## వైభవంగా బేరివారి మండపం గణేష్ హెూమం, అన్నదాన కార్యక్రమాలు

- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: శ్రీకాళహస్తి పట్టణం బేరివారి మండపం కొండమిట్ట వినాయక స్వామి కమిటీ గత కొన్ని సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ నేతృత్వంలో పట్టణంలోని బేరివారి మండపం మట్టి వినాయకుని ఉత్సవాలలో భాగంగా గణేష్ మహారాజ్ యొక్క హెూమం వేదమంత్రాలు సాక్షిగా అత్యంత వైభవో పేతంగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్సి వి నాయుడు, కూటమి నాయకులు అతిథులుగా హెూమం భక్తి శ్రద్ధలతో జరిగింది. తదనంతరం అన్నదానం జరిగినది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, తెలుగుదేశం నాయకులు చెంచయ్యనాయుడు, మునిరాజా నాయుడు, రెడ్డి వారి గగురువారెడ్డి, విజయ్ కుమార్ నాయుడు, పేట బాలాజీ, మోరే ఉమేష్, నాగమల్లి దుర్గప్రసాద్, రామి శెట్టి సాయి, వజ్రం కిషోర్, రెడ్డి నెమల్లూరు బుజ్జి, రాజు, ఢిల్లీ, కిట్టు, జనసేన కొట్టేసాయి, కోనేటి అయ్యప్ప, వినయ్, బిజెపి మండల అధ్యక్షులు ఏడం కృష్ణయ్య, హరీష్ రెడ్డి, భగీర్తి వెంకటేష్, తిరుమల శెట్టి నరేష్, ప్రేమ్ కుమార్ రెడ్డి, పుల్లమ నాయుడు, కుమార్ నాయుడు, ధర్మయ్య, అమర్నాథ్, వాసు, లింగా బత్తిన గోపాల్, కన్నా వెంకటేశ్వర్లు, పుణ్యం ఢిల్లీ కుమార్, చందు రాయల్, యువమోర్చా సభ్యులు తానికొండల భరత్ నాయుడు, చోటు, పవన్, రవి రాయల్, ధనుష్, గిరిధర్ సాయి, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.







## ఎన్టీఆర్ సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ



**కుప్పం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలో జరిగిన ఎన్టీఆర్ సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో టీటీడీ బోర్డు మెంబర్ వైద్యం శాంతారాం పాల్గొన్నారు. అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం తీసుకుంటున్న పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. సమాజంలోని ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జె.కె సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

**నూతన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ:** మండలంలోని వెండుగంపల్లి పంచాయతీ పూజారప్ప కొట్టాలు డయాలిస్ పేషెంట్ రానెమ్మ కు నూతనంగా వచ్చిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ 10వేల



రూపాయలును కుప్పం మండలం కో క్లస్టర్ ఇంచార్జ్ వెడి,స్థానిక నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెండుగంపల్లి సర్పంచ్ అభ్యర్థి మురుగేష్ (జిఎంఎస్), యూనిట్ ఇంచార్జి రమేష్, బూత్ ఇంచార్జ్ మురుగేష్,బూత్ కో ఇంచార్జ్ మునెప్ప, యువత అధ్యక్షులు సేటు, స్కూల్ చెర్మన్ చంద్రశేఖర్, యువత ఉపాధ్యక్షులు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలోశ్రీ కొండమల్లీ శ్వర స్వామి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయితీ డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీ శ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం శ్రీ కొండమల్లీ శ్వర స్వామినిప్రత్యేకంగా అలంకరించారు. స్వామి వారికి అభిషేక పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న పంచముఖ ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వాహులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు.

## మండలంలోఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ 93:43 శాతం పింఛలను పంపిణీ చేసినట్లు ఎంపీడీవో చంద్రమౌళి తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు. పంచాయితీ సచివాలయం సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపి పార్టీ, జనసేన పార్టీ నాయకులు పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు ప్రజా నాయకుడు వైయస్సార్ వర్ధంతి



**తడ, మేజర్‌న్యూస్:** రైతు బాంధవుడు, ప్రజా నాయకుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా. వైయస్ రాజశేఖర్‌రెడ్డి 9వ వర్ధంతి సభను విజయవంతం చేసేందుకు మండల వైసీపీ శ్రేణులు అందరూ కదలి రావాలని తడ మండలం వైసిపి కన్వీనర్ మరియు సర్పంచ్ కెలవి ఆర్ముగం పిలుపునిచ్చారు. ఉమ్మడి రాష్ట్రాలలో అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడిగా 104, 108,రాజీవ్ ఆరోగ్య శ్రీ వంటి పథకాలకు రూపకల్పన చేసిన మహానేతకు తడ సర్కిల్లో గణ నివాళులు అర్పించాలని, ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించాలని కెలవి ఆర్ముగం పార్టీ శ్రేణులను కోరారు. ముందుగా అనపగుంట గ్రామం వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించిన అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేయనున్నారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తప్పకుండా హాజరుకావాలని కెలవి ఆర్ముగం కోరారు.

## 6.34 లక్షల రూ పింఛన్ల డబ్బులు స్వంత ఖర్చులకు వాడుకున్న సెక్రటరీ

**- బండ్లపల్లి సెక్రటరీ శ్రీనివాసులుపై పోలీసులకు ఫిర్యాదు**



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని బండ్లపల్లి సచివాలయం పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులు పింఛన్లు పంపిణీ చేసినట్లుసమాచారం రాకపోవడంతో అతన్ని వెతుకులాడి ఎంపీడీఓ కార్యాలయం తీసుకొని రాగా పింఛన్లు సమాచారం అడిగితే స్వంత ఖర్చులకు వాడేసుకొన్నానని రాత మూలకంగా రాసి ఇచ్చాడని , ఇతని పై ఎంపీడీవో లీలా మాధురి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసింది వారిఆదేశాల మేరకు పుంగనూరు పోలీసులకు పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయకుండా 6.34 లక్షల రూపాయలు స్వంత ఖర్చులకు వాడుకొన్నాడని ఫిర్యాదు చేసింది.

## తెదేపా జిల్లా స్థాయి సమావేశంలో పాల్గొన్న సి కే సాయిక్రిష్ణా రెడ్డి



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** తెదేపా సంస్థాగత ఎన్నికల్లో భాగంగా సోమవారం చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్ మోహన్ కార్యాలయంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు సి ఆర్ రాజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సీకే బాబు తనయుడు యువనేత సీ కే.సాయిక్రిష్ణా రెడ్డి పాల్గొన్నారు.

## గుడిమల్లం పరుశురామేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి కృషి చేయండి

**ముఖ్యమంత్రికి బత్తల గిరినాయుడు విన్నపం**



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** గుడిమల్లం శ్రీ పరశురామేశ్వర స్వామి ఆలయ చైర్మన్ బత్తలగిరి నాయుడు శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనతో సలహాలతో నారా చంద్రబాబు నాయుడు కలిశారు. ఈ సందర్భంగా ఆలయ చరిత్ర గల పుస్తకమును ఇచ్చి తమ దేవాలయం రావలసిందిగా ఆహ్వానించారు. సీఎం సానుకూలంగా స్పందించి అతి త్వరలో మీ దేవాలయానికి వస్తానని చెప్పి డెవలప్మెంట్ కి ప్రపోజల్ పంపించమని తెలియజేశారు.

# నోటీసులు జారీ చేయకుండా భవనాన్ని కూల్చాలనుకోవడం దారుణం

**– ఆవేదన వ్యక్తం చేసిన బాధితులు**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** చిత్తూరు నగరంలోని హై రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా తమకు ఎటువంటి ముందస్తు నోటీసులు జారీ చేయకుండా తమ షోరూమ్ భవనాన్ని కూల్చాలనుకోవడం దారుణమని స్థానిక కట్టమంచిలోని సూర్యప్రతాప్ కళ్యాణ మండపం ఎదురుగా నిర్వహిస్తున్న ఎస్ అండ్ ఎస్ సుజుకి షోరూమ్ నిర్వాహకులు వాపోయారు. ఈ మేరకు సంబంధిత షోరూం నిర్వాహకులు, అందులో పనిచేసే ఉద్యోగులు, సిబ్బంది సోమవారం ఉదయం మున్సిపల్ అధికారుల ఏకపక్ష తీరును తీరును నిరసిస్తూ షోరూమ్ ఎదుటే ధర్నా నిర్వహించారు. ఈ క్రమంలో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కార్యక్రమంలో ఎస్ అండ్ ఎస్ సుజుకి షోరూమ్ ఉద్యోగులు, సిబ్బంది మున్సిపల్ ఇంజనీర్ వెంకటరామిరెడ్డికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ... ఎస్ అండ్ ఎస్ సుజికి షోరూమ్ లో 50 మందికి పైగా ఉద్యోగులు,



సిబ్బంది విధులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఎటువంటి ముందస్తు నోటీసు జారీ చేయకుండానే హై రోడ్డు విస్తరణ పనులలో భాగంగా తమ షోరూమ్ భవనాన్ని కూల్చేందుకు మున్సిపల్ అధికారులు ఉపక్రమించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తమకు సమాచారం, సమయం ఇచ్చి ఉంటే తాము ప్రత్యామ్నాయ భవనంలో షోరూమ్ ను మరో ప్రాంతానికి మార్పు చేసుకుని ఉండే వాళ్ళమన్నారు. ఉన్న పలంగా భవనాన్ని కూల్చితే తాము ఉపాధి కోల్పోతామని, తమపై ఆధారపడిన కుటుంబాలు సైతం రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ షోరూమ్ కు పరిసర ప్రాంతాల్లోని అనేక భవనాల తొలగింపు ప్రక్రియను పక్కనపెట్టి, తమనే టార్గెట్ చేయడం బాధాకరమన్నారు. తమకు సమయం ఇస్తే త్వరలో ఖాళీ చేసి వేరే భవనంలో షోరూమ్ ను ఏర్పాటు చేసుకుంటామని వారు మున్సిపల్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో 30 మందికి పైగా షోరూం ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 195 అర్జీలు: జేసీ

**తిరుపతి బ్యూరో మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా జాయింట్ కలెక్టర్ అర్జీదారులకు వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ ఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జలకు పరిష్కారం చూపాలన్నారు. పీ జి ఆర్ ఎస్ లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విభిన్న ప్రతిభావంతురాలైన ఎస్.పి షాజహాన్, కురవ కాలువ, పాపనాయుడు పేటకి చెందిన వారు కుటుంబ సభ్యులతో కలిసి గ్రీ వెన్స్ నందు ట్రై సైకిల్ ని అందించాలని జాయింట్ కలెక్టర్ కి అర్జీని సమర్పించుకోగా తక్షణమే స్పందించి అప్పటికప్పుడే విభిన్న ప్రతిభావంతులు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా సుమారు 12 వేల రూపాయలు విలువగల ట్రై సైకిల్ ను విభిన్న ప్రతిభావంతురాలైన ఎస్.పి షాజహాన్ కు కుటుంబ సభ్యులు సమక్షంలో అందజేశారు. ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షీ తో పాటు డి ఆర్ ఓ నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేందర్ రెడ్డి, శివశంకర్ నాయక్, రోజ్ మాండ్, సుధా రాణి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు.

## 34 వ డివిజన్‌లో పెన్షన్ల పంపిణీ



**తిరుపతి, మేజర్‌న్యూస్ :** నగరంలోని 34వ డివిజన్‌లో ఆ డివిజన్ క్లస్టర్ ఇంచార్జ్, టిడిపి తిరుపతి పార్లమెంటు అధికార ప్రతినిధి మునిశేఖర్ రాయల ఆధ్వర్యంలో రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ మన్నూరు సుగుణమ్మ చేతుల మీదుగా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముని శేఖర్ రాయల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి, యువ నాయకుడు నారా లోకేష్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలు అన్ని అమలుచేసి ప్రజల మన్న నలు పొందిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు అని కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 14 నెల కాలంలోనే తిరుపతి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్లు ఆర్ ముని రామయ్య, రామమూర్తి రాయల్, బాలసుబ్రమణ్యం రెడ్డి,డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కడియాల భూపతి, ప్రకాష్,బూత్ ఇంచార్జ్ యశ్వంత్, కొండమ్మ, స్వప్న, యుగంధర్ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## బీసీ నగర అధ్యక్షులుగా ఉదయ్ కుమార్



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ బిసి చిత్తూరు నగర అధ్యక్షులుగా ఉదయ్ కుమార్ ఎన్నికయ్యారు. సోమవారం శాసన సభ్యులు ప్రజా దర్బార్ సమావేశ మందిరంలో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కమిటీని ప్రకటించారు. ఇందులో భాగంగా చిత్తూరు నగర బీసీ సెల్ నగర అధ్యక్షులుగా 47 వ డివిజన్ ఇంచార్జ్ ఉదయ్ కుమార్ ను ఏకగ్రీవంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ టీడీపీ పార్టీ అభివృద్ధికి చేసిన కృషిని గుర్తించి ఎమ్మెల్యే తనకు అవ కాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తమపై ఉంచుకు న్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పార్టీ ఆదేశాల మేరకు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెలుపునకు కృషి చేస్తానని తెలిపారు. ఈ అవకాశం కల్పించిన చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, చిత్తూరు టిడిపి నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఉదయ్ కుమార్ ను అభినందించారు.

## మృత్యుంజయ స్వామికి విశేష పూజలు



**శ్రీకాళహస్తిఅర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీ కాళహస్తీశ్వర ఆలయంలో వెలసిన మృత్యుంజయ స్వామికి సోమవారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయంలోని స్వామి మూలవిరాట్టుకు విభూతి, చందనం, తేనే, పన్నీరు తదితర సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం విశేష పూమాలికలతో అలంకరించి, హారతులు ఇచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఏటవా కిలి పంచాయతీ ఏటవాకిలి గ్రామం నందు సోమవారం ఎంఆర్ఓ రాము, ఆర్ ఐ పనింద్ర, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మోపురి మోహన్ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.

## వైసీపీ నేతకు ఎంపిపి నివాళులు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని అక్కగారిపేట గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు అట్ల చెంచయ్య అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు.సమాచారం అందుకున్న పెళ్లకూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి అక్కగారిపేట గ్రామానికి చేరుకొని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం శోక సంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియచేసారు.ఆయన వెంట వైసీపీ నాయకులు అట్ల కృష్ణయ్య,అట్ల గోపాల్,పేట సుధాకర్ తదితరులు ఉన్నారు.

## వేదిక్ వర్సిటీకి ఐకేఎస్ గుర్తింపు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖకు చెందిన ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్ డివిజన్ అఖిల భారత స్థాయిలో 8 ఉన్నత విద్యాసంస్థలకు ఐకేఎస్ గుర్తింపు నిచ్చింది. ఇందులో భాగంగా టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎస్వీ వేదిక్ యూనివర్సిటీకి ఐకేఎస్ గుర్తింపునిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. దీంతో ప్రజాప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వేద, వేదాంగ, వేదాంతం పాత్రను దృష్టిలో ఉంచుకొని పరిశోధన చేయడానికి తగిన ఆర్థిక సహాయంతో కూడిన పరిశోధనా కేంద్రాన్ని కేటాయించారు. భవిష్యత్తులో పనితీరును బట్టి శ్రీవేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయానికి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీగా గుర్తింపు తెచ్చుకోవడానికి ఇది తొలి సోపానం కానుంది. గుర్తింపుకు సహకరించిన ఫ్యాకల్టీ ఆఫ్ రీసెర్చ్ ప్రొఫెసర్ వెంకట రాధేశ్యామ్, డాక్టర్ ఎంవీఎన్ పవన్ కుమారశర్మను వర్సిటీ వీసీ రాణి సదాశివమూర్తి, రిజిస్ట్రార్ భాస్కరుడు అధికారులు, అధ్యాపకులు అభినందించారు.

## చీర్ల కిరణ్‌కు తెలుగు తేజం అవార్డు



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** ప్రపంచంలోనే అతిపెద్ద అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవ సంస్థ,9 దేశాలలో విస్తరించి ఐఎస్ఓ గుర్తింపు పొందిన సంస్థ అయిన "శ్రీశ్రీ కళా వేదిక" వారు ఆంధ్రప్రదేశ్ సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు చీర్ల కిరణ్ కి "తెలుగు తేజం"అవార్డును పల్నాడు జిల్లా నరసరావుపేటలో ప్రధానం చేయడం జరిగింది. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ ఆనందబాబు,ఆంధ్రప్రదేశ్ గ్రంధాలయం చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు,పింగళి వెంకయ్య మనవడు నరసింహ,గుర్రం జాషువా మనవరాలు రేవతి,కవి శ్రీనాధుడు మనవడు శ్రీనివాస శాస్త్రీ,తెలుగు అధికార ప్రతినిధులు,కవులు,శ్రీశ్రీ కళావేదిక సభ్యులు శాంతబాయ్, వెంకటరావు తదితరులు పాల్గొని అవార్డు గ్రహీత చీర్ల కిరణ్ ను అభినందించారు.

## శ్రీనిధి చెక్కు పంపిణీ చేసిన విప్ థామస్



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** శ్రీనిధి పథకం ద్వారా నాలుగు సంఘాలకు ఎమ్మెల్యే, విప్ డాక్టర్ వి ఎం థామస్ సోమవారం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీనిధి ద్వారా పొందిన రుణాలను మహిళలు జీవనోపాధి పెంపుదలకు వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. నాలుగు సంఘాలకు 17 లక్షల 50 వేల రూపాయలు చెక్కును అందజేశారు. కార్యక్రమంలో వెదురుకుప్పం ఏపీఎం పరశురామిరెడ్డి, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## ఆపరేషన్ స్వర్ణ పేరిట స్వర్ణముఖి నది ప్రక్షాళన...

**హైడ్రా తరహాలో ప్రత్యేక టీంల ఏర్పాటు...**

**ఆక్రమణలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు...**

**మీడియా సమావేశంలో తుడా చైర్మన్ డాక్టర్ సి. దివాకర్ రెడ్డి...**

**తిరుపతి, మేజర్ న్యూస్:** పవిత్రమైన స్వర్ణముఖి నది పరివాహ ప్రాంతాలు ఆక్రమణలకు గురయ్యాయని, ఆపరేషన్ స్వర్ణ పేరిట స్వర్ణముఖి నది ప్రక్షాళన చేపట్టేందుకు శ్రీకారం చుట్టామని తుడా చైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలిపారు. సోమవారం తుడా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ సి దివాకర్ రెడ్డి మాట్లాడారు. పవిత్రమైన స్వర్ణముఖి నది 130 కిలోమీటర్ల మేర పొడవు ఉందని, దాని వెంబడి వైసిపి హయాంలో భారీగా ఆక్రమణలు జరిగాయని ఆరోపించారు. పవిత్రమైన స్వర్ణముఖి నది పరిరక్షణ కోసం కొత్త జీవో తీసుకువచ్చామని చెప్పారు. వైసిపి నాయకులు సురముకి నదికి ఇరువైపులా భూములు కబ్జాలు చేసి కోట్లాది రూపాయలకు అమ్మేశారని తెలిపారు. వంకలు చెరువులను తప్పుడు పుత్రాలను సృష్టించి అమ్ముకున్నారని పేర్కొన్నారు. స్వర్ణముఖి నది బఫర్ జోన్ అని తెలిసి కూడా పట్టించుకోకుండా వైసిపి నేతలు కబ్జాలకు పాల్పడ్డారన్నారు. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా స్వర్ణముఖి నది అభివృద్ధికి నడుం బిగించామని చెప్పారు. నదికి ఇరువైపులా ఉన్న ఆక్రమణ కట్టడాలు కబ్జాలను తొలగిస్తామని తెలిపారు. హైదరాబాదులోని హైడ్రా తరహాలో ప్రత్యేక టీంలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. స్వర్ణముఖి నది బఫర్ జోన్ లో స్థలాలు విక్రయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. స్వర్ణముఖి నది ఆక్రమణలకు గురి కావడం వల్ల రెండేళ్ల క్రితం స్వర్ణముఖి నది వరదల్లో అపార నష్టం జరిగిందన్నారు. ఇదంతా వైసిపి ప్రభుత్వం చేసిన పాపమేనని చెప్పారు. త్వరలో తుడా మున్సిపల్ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో కమిటీ వేసి ఆక్రమణలను తొలగించేందుకు శ్రీకారం చుడుతామని చెప్పారు. ఆక్రమణలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆక్రమ కట్టడాల తొలగింపు బాధ్యతను తుడాకు అప్పగిస్తూ జీవో జారీ చేశారన్నారు. తుమ్మలగుంట లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ పేరిట 40 కోట్ల రూపాయలు నిధులు దుర్వినియోగం అయ్యాయని తెలిపారు. చూడాలో జరిగిన అవినీతి అక్రమాలపై విజిలెన్స్ విచారణ పూర్తయిందని ప్రభుత్వానికి నివేదిక పంపామన్నారు. తుడా నిధులు 270 కోట్లు ఎంపీడీవోల ఖాతాలకు మళ్లించి వైసీపీ నేతలు దోచుకున్నారని ఆరోపించారు. తనకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి ఎలాంటి విభేదాలు లేవని మేము కలసి పనిచేసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు ఆశించకుండా తుడా భూములను వినియోగించుకుని నిధుల సమీకరణకు ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. నగరంలో కొన్ని స్టార్ హోటల్ నిర్మాణంకు అనుమతులు ఇచ్చాం తిరుపతిలో పెట్టుబడులు పెట్టమని పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశామని చైర్మన్ డాక్టర్ సి దివాకర్ రెడ్డి తెలిపారు.




## ఐకెఎస్ సెంటర్ ఏర్పాటు అభినందనీయం : విసి జిఎస్ఆర్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సంస్కృత భాషను భారతీయ జ్ఞాన పరంపరకు నిధిగా పరిగణిస్తూ కేంద్ర ప్రభుత్వం సంస్కృతవర్సిటీలో ఐకెఎస్ సెంటర్ ఏర్పాటు అభినందనీయమని విసి జిఎస్ఆర్ కృష్ణమూర్తి హర్షం వ్యక్తం చేశారు. జాతీయ సంస్కృత వర్సిటీలో మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ ద్వారా ఐకెఎస్ ఇండియన్ నాలెడ్జ్ సిస్టం కేంద్రం ఏర్పాటు చేయడంతో ఐకెఎస్ పై ప్రొ. హెచ్.లజపతి రాయ్ సోమవారం అవగాహన వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా విసి జిఎస్ఆర్ కృష్ణమూర్తి అధ్యాపక బృందానికి అభినందన తెలియజేశారు. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ఆచార్య ప్రొ. హెచ్.లజపతిరాయ్ వాల్మీకి రీసెర్చ్ సెంటర్ రామాయణం కేంద్ర డైరెక్టర్ ఇండియన్ నాలెడ్జ్ సిస్టంపై అవగాహన కల్పించారు. ధర్మం, రాజ్యాంగాన్ని ఏ విధంగా అనుసంధానించాలి.? వాల్మీకి రామాయణం ద్వారా నైతిక న్యాయ శాస్త్రం ఏ విధంగా అన్వేషించాలి. అనే అంశంపై ఆయన ప్రత్యేకించి మాట్లాడారు. అనంతరం విసి మాట్లాడుతూ ఐకెఎస్ కేంద్రం ఏర్పాటుతో విద్యార్థులకు పిజి కోర్సులు ప్రతి ఒక్కరూ చదువుకునేలాగా పాఠ్యాంశాలు నిర్మిస్తామని తెలియజేశారు. చైతన్య ఫిలాసఫీ, అక్షర పురుషోత్తమ ఫిలాసఫీని కూడా త్వరలోనే ప్రారంభిస్తామని తెలియజేశారు. సంస్కృత భాషను ప్రతి ప్రాంతానికి చేరవేస్తూ సంస్కృతంలో నిక్షిప్తమై భారతీయ జ్ఞాన పరంపరను అందరికీ అందించడమే లక్ష్యంగా జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం అకాడమిక్ డీన్ ప్రొ.రజనీకాంత్ శుక్ల, రిజిస్ట్రార్ కడియం వెంకట నారాయణ రావు, వివిధ స్కూల్స్ డీన్స్, హెచ్.ఓ.డీస్, విభిన్న విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమమే లక్ష్యం : ఎమ్మెల్యే బొజ్జల

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** ప్రజా సంక్షేమ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి మండలం కాపుగున్నేరిలో సోమవారం ఏర్పాటుచేసిన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం మనకు రాగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో ఉన్న రూ. 3 వేలును రూ.4 వేలకు పెంచినట్లు పేర్కొన్నారు. ప్రతి లబ్ధిదారునికి ప్రతి నెల ఒకటో తేదీ వేకువజామునే ఇంటి వద్దకే పింఛన్ అందజేస్తున్నట్లు తెలిపారు. పేదల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రితో పాటు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు పనిచేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. లబ్ధిదారులకు ఎమ్మెల్యే స్వయంగా పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రంగనేని చెంచయ్య నాయుడు, కామేష్ యాదవ్, జగదీశ్వర్ రెడ్డి, బత్తిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## బస్టాండ్ సర్కిల్ వద్ద మద్యం షాపులు నియంత్రించి ట్రాఫిక్ క్రమబద్ధీకరించండి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వద్ద ఉన్న బ్రాందీ షాపులు నియంత్రించి పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు అరికట్టాలని జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాళహస్తి దేవస్థానంనకు వచ్చే భక్తులకు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. శ్రీకాళహస్తి పట్టణం పోలీసులు. ఎక్సైజ్ శాఖ పోలీసులు వెంటనే స్పందించి నిరంతరం ట్రాఫిక్కు అంతరాయం కలుగుతున్న బ్రాందీ షాపులను వేరొక చోటుకు మార్పులు చేసి వాహనదారులకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. గవర్నమెంట్ హాస్పిటల్ కి అంబులెన్స్ వెళ్లాలన్నా మందుబాబులు దారి ఇవ్వడం లేదు. శ్రీ సిటీకి డ్యూటీలు కొరకు పోయే మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఎన్టీఆర్ విగ్రహం నుండి పోవు ఇంటర్ మహిళ జూనియర్ కళాశాల పోవు మహిళా విద్యార్థులకు ఇబ్బందికరంగా మారింది. మందు బాబులు రోడ్డుకు అడ్డంగా బండ్లు పార్క్ చేసి మద్యం బాటిల్ కొనుగోలు కొరకు వచ్చేవరకు ప్రజలకు ట్రాఫిక్ స్తంభిస్తున్న కూడా పట్టించుకోకపోవడం లేదని తెలిపారు. ప్రశ్నించిన ప్రజలపై అసభ్య పదజాలంతో తిట్టుతూ గొడవలు చేయడం ఆనవాయితీగా ఏర్పడింది. వెంటనే శ్రీకాళహస్తి పట్టణం పోలీసులు. అధికారులు స్పందించి మందుబాబులు ఆగడాలు అరికట్టి బస్టాండ్ ఆవరణలో ఉన్న మద్యం దుకాణాలను బదిలీ చేసి, బస్టాండ్ ఆవరణలో ప్రశాంత వాతావరణం నెలకొల్ప వలసిందిగా కోరారు.

## వ్యవసాయ కళాశాలలో పారదర్శకంగా పాలన

**- విశ్వవిద్యాలయంపై దుష్ప్రచారం తగదు**

**- మీడియా సమావేశంలో వీసీ డాక్టర్ ఆర్.శారదా జయలక్ష్మీ దేవి**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పాలన పూర్తిగా పారదర్శకంగా సాగుతుందని, కొంతమంది కావాలని పనికట్టుకొని విశ్వవిద్యాలయంపై దుష్ప్రచారం చేస్తున్నారని వర్సిటీ ఉపకులపతి డాక్టర్ ఆర్.శారదా జయలక్ష్మీ దేవి మండిపడ్డారు. తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, వ్యవసాయ కళాశాలను సోమవారం ఆమె సందర్శించి శాస్త్రవేత్తలతో అధ్యాపకులతో ముచ్చటించారు. అనంతరం స్వర్ణముఖి అతిథి గృహంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో రైతాంగానికి వ్యవసాయానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, రైతుల శ్రేయస్సు కోసం పరిశోధనలు నాణ్యమైన వ్యవసాయ విద్యను అందిస్తున్నామని తెలిపారు. వర్సిటీ ప్రతిష్టను దిగజార్చే విధంగా అసత్య ఆరోపణలు కొంతమంది చేస్తున్నారని ఆగ్రహించారు. కొందరు వ్యక్తులు అసత్య ఆరోపణలు తనను ఆవేదనకు గురి చేసాయని, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పాలన నిబంధనలు, చట్టాలకు లోబడి సాగుతున్నదని, ఎటువంటి ఉల్లంఘనలు ఉండవన్నారు. ఆన్లైన్, గ్లోబల్ టెండర్ల ద్వారానే పనులు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వవిద్యాలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నాయని, వాటిని అవసరాలకు అనుగుణంగా రాష్ట్రంలోని అన్ని వ్యవసాయ కళాశాలలు, పరిశోధన స్థానాలకు అధికారుల అభీష్టం మేరకు కేటాయిస్తున్నామని, అది గిట్టని కొందరు వ్యక్తులు అసత్య ప్రచారం చేస్తూ వర్సిటీ పాలనపై ఆరోపణలు చేస్తూ రైతులకు ద్రోహం చేసే ప్రయత్నం చేస్తున్నారని అభిప్రాయపడ్డారు.

**బ్లాక్ సోల్జర్ ఫ్లై ఫార్మింగ్ లేబరేటరీ ప్రారంభం:** ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాలలో బ్లాక్ సోల్జర్ ఫ్లై ఫార్మింగ్ ను వేస్ట్ టు వెల్త్ ప్రాజెక్టు కింద రూ.20 లక్షల ఐసిఆర్ నిధుల ద్వారా నూతనంగా ఏర్పాటు చేసిన లేబరేటరీ విసి, డాక్టర్ ఆర్ శారద జయలక్ష్మిదేవి సోమవారం ప్రారంభించారు. అలాగే కళాశాలలో అత్యాధునిక మూల్యాంకన కేంద్రాన్ని ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డి డాక్టర్ ఎం వి రమణ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంచాలకులు డాక్టర్ వి సుమతి, కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.




## ఘనంగా మన పాఠశాల - మన ఆత్మగౌరవం

**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్సిక్ మహా సంఘ్ (ఏబీఆర్ఎస్ఎం), ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘ్ (ఏపీయూఎస్) సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం దేశావ్యాప్తంగా 5 లక్షల పాఠశాలల్లో మన పాఠశాల, మన ఆత్మగౌరవం పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఎస్వీ యూనివర్సిటీ క్యాంపస్ స్కూల్లో మన పాఠశాల-మన ఆత్మగౌరవం అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీఆర్ఎస్ఎం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ వైవి రామిరెడ్డి మాట్లాడుతూ వ్యక్తిత్వ నిర్మాణం, క్రమశిక్షణ, సమయపాలన సామాజిక స్పృహ వంటి లక్షణాలు పాఠశాల విద్య నుంచే ప్రారంభం అవుతాయన్నారు. చిన్న వయసు నుండే విద్యార్థినీ విద్యార్థులను బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దే ఉద్దేశంతో జాతీయస్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిండం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని షకీనాతో పాటు దాదాపు 700 మంది విద్యార్థులు, 40 మంది అధ్యాపకులు, ఏబిఆర్ఎస్ ఎం రాష్ట్ర కోశాధికారి ప్రొఫెసర్ ఎం రాజశేఖర్, ఇంజనీరింగ్ వింగ్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎన్ బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

# కాణిపాకంలో వృషభవాహనంపై వరసిద్ధుని వైభవం



**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో ఈనెల 27న బుధవారం నుంచి అత్యంత వైభవంగా జరుగుతున్న స్వామి వారి వార్షికబ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి వివిధ రకాల విద్యుత్ దీపాలతో వివిధ రకాల పరిమిళ పుష్పలతో అలంకరించిన వృషభవాహనంపై వరసిద్ధి వినాయకస్వామి ఉత్సవమూర్తులు ఊరేగుతూ భక్తులను అలరించారు. ఈమేరకు ఆలయ వరుస ఉభయదార్లు అయిన కాణిపాకం గ్రామానికి చెందిన ఆర్యవైశ్య వంశస్థులు ఉదయం స్వామివారి మూల విరాట్‌కు వివిధారకాల పరిమిళసుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు పంచామృతం పంచిపెట్టారు. అనంతరం రాత్రి వృషభ వాహనం ఉభయదార్లులైన కాణిపాకం, సంతపల్లి, మారేడుపల్లి, ముదిగోళం, చిత్తూరు వంటి,ప్రాంతాలకు చెందిన శాలివాహన వంశస్థులు ఆలయ గ్రామోత్సవం నిర్వహించారు. ఉభయదార్లు గర్భాలయం, ఆంత్రాలయం, అర్ధ మండపం, ఆణి వేటి మండపం, సుభధ మండపం వంటి ప్రదేశాలలో వివిధారకాల పరిమిళ విదేశ పుష్పాలతో,మామిడి తోరణాలతో, అరటి బొద్దెలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. తరువాత రాత్రి వివిధారకాల పరిమిళ పుష్పాలతో,రంగు రంగుల విద్యుత్ దీపాలతో దేదివ్య మానంగా అలంకరించిన బంగారు పెద్ద శేష వాహనం పై సిద్ధి బుద్ధి సమేత శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి ఉత్సవ మూర్తులను ఉంచి కాణిపాకం గ్రామ పురవీధులు గుండా బాణసంచాలు పేలుస్తూ మంగళ వాయిద్యాలు నడుమ ఘనంగా ఊరేగుంచారు. అలాగే ఆలయ ఉభయదార్లు గ్రామోత్సవంలో కళాశాలను తీసుకొచ్చి స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ ఈవో పెంచల కిషోర్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఆలయ ఎఇఓలు రవీంద్ర బాబు, ఎస్వీ కృష్ణా రెడ్డి, హరిమాధవ రెడ్డి,ప్రసాద్,ధనపాల్, సూపర్ డెంట్లు,కోదండపాణి, వాసు, ప్రధాన అర్చకులు యన్. సోమశేఖర్, సహాయ అర్చకులు గణేష్ గురుకుల్, రాఘవేంద్ర, ధర్మే శ్వర్ గురుకుల్, ఉన్నికృష్ణ, రవిలతో పాటు వేదపండితులు బంగారు పెద్దశేష వాహన ఉభయదార్లు వివిధ సూధురా ప్రాంతాల నుంచి తరలి వచ్చిన పలువురు భక్తులు పాల్గొన్నారు.

## వరసిద్ధి వినాయకునికి ఎమ్మెల్యే పట్టు వస్త్రాలు సమర్పణ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం తరుపున కాణిపాకం వినాయకునికి పట్టువస్త్రాలను ఎమ్మెల్యే బొజ్జల, ఆలయ ఈవో, అధికారులు సమర్పించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం తరుపున పట్టు వస్త్రాలు సమర్పించడానికి శాసనసభ్యులు బొజ్జల సుధీర్‌రెడ్డి దంపతులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. కాణిపాకం ఆలయ ఈఓ, అధికారులు, అనంతరం పట్టు వస్తాలుసమర్పించి స్వామిని ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. వారికి ఆశీర్వచనం చేసి స్వామి చిత్రపటం, ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అధికారులు, శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# తెలుగు యువత నగర అధ్యక్షులుగా గోకుల్ చౌదరి



(మొదటిపేజీ తరువాయి)

నియమించినందుకు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారాలోకేష్, టీడీపీ సీనియర్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా నియమితులైన గోకుల్‌చౌదరిని పలువురు అభినందించారు.

## తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా పచ్చయ్యప్పన్



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ చిత్తూరు నగర ప్రధాన కార్యదర్శిగా పచ్చయ్యప్పన్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం లక్ష్మీ నగర్ కాలనీలోని ప్రజా దర్బార్ సమావేశ మందిరంలో చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ తెలుగుదేశం పార్టీ చిత్తూరు నగర ప్రధాన కార్యదర్శిగా పచ్చపన్ ను ప్రకటించారు. పచ్చయప్పన్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి పార్టీలో అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ టిడిపి జిల్లా అధ్యక్షులు సీఆర్ రాజన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరిని కలుపుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఆయనను పలువురు ఘనంగా సన్మానించారు.

## పీజీఆర్ఎస్ వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు : కలెక్టర్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన వినుతల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమ వారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన



పి.జి.ఆర్.యస్ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన 297 అర్జీలను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్వీకరించారు.జిల్లా కలెక్టర్ వారితో పాటు ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడేల్ ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ కె.మోహన్ కుమార్, ఆర్డీవో శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, డిప్యూటీ కలెక్టర్ కుసుమ కుమారి వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాసమస్యల పరిష్కార వేదికకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాల పరిమితులో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# సంపదను పెంచుకో.. ఇతరలకు పంచుకో: వెంకయ్య నాయుడు

(మొదటిపేజీ తరువాయి)

ఉచిత తాగునీటి సరఫరా, గ్రామీణ ప్రాంతాల్లో బల్లలు ఏర్పాటు, ఉచితంగా బాడీ ఫ్రీజర్‌లు వైకుంఠ రథం ఇవ్వడం ఇలా ఎన్నో రకాల సేవా కార్య క్రమాలు



ఎవరిదగ్గర సాయం తీసుకోకుండా ప్రజలకు అందించడం గర్వించదగ్గ విషయమన్నారు. ప్రతి గ్రామంలో విద్యాలయం, దేవాలయంతో పాటు సేవాల యం కూడ ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో కొంత భాగం సమాజానికి ఖర్చుచేసే విధంగా ఉండాలన్నారు. చేసిన సహాయం చిన్నదా పెద్దదా అని కాకుండా పది మందికి సహాయపడేవిధంగా ఉందని భావించాలన్నారు. సంపాదిస్తే వచ్చే తృప్తి కన్నా సేవ చేస్తే వచ్చే తృప్తి ఎక్కువగా ఉంటుందన్నారు. తల్లి దండ్రులు తమ పిల్లలకు ఆస్తులతో పాటు మంచి తనాన్ని, మానవత్వంని, సంస్కారాన్ని పిల్లలకు అందించాలన్నారు. ఇప్పుడు ఉన్న సాంకేతిక రంగంలో కూడ గూగుల్ కన్నా కూడా గురువేముఖ్యమన్నారు. మానవుని జీవితంలో సేవ ఒక భాగస్వామ్యం కావాలని సేవలేని జీవితం నిరర్థకమన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు కూడ రాష్ట్ర ప్రజలకు ఉచితంగా డబ్బులు ఇవ్వడం మానుకోవాలని వాటిబదులుగా విద్యా వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.అదేవిదంగా తన సువర్ణ చేతుల మీదుగా లలితమ్మ విద్యావికాస ఉపకార వేతనాలను విద్యార్థులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి,సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, ప్రజా ప్రతినిధులు డా.రంగినేని కృష్ణయ్య, ట్రస్ట్ ప్రెసిడెంట్ చాగణం వరలక్ష్మి, ఋషి కేశవరావు, ట్రస్ట్ సిఈఓ పెనుబల్లి సీతారామనాయుడు, ట్రస్ట్ ఏఓ కృష్ణా పాల్గొన్నారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**పూతలపట్టు నియోజకవర్గం :**
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు

**కుప్పం నియోజకవర్గం :**
1. రామకుప్పం.

**పలమనేరు నియోజకవర్గం :**
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

**గంగాధర నెల్లూరు నియోజకవర్గం :**
1.పెనుమూరు, 2.గంగాధర నెల్లూరు

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116



## పేదలకు అండగా ఎన్టీఆర్ భరోసా పింఛన్

**కుప్పం, మేజర్‌న్యూస్:** పేద ప్రజల మనసుల్లో కూటమి ప్రభుత్వం చెరగని ముద్ర వేసుకుంటుందని రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి అన్నారు. ఈ సంధర్భంగా కుప్పం మండల పరిధిలోని చెక్కునత్తం పంచాయతీ, అడవి ములకలపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణి కార్యక్రమంలో మణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి పెంచిన పింఛన్ పంపిణీ చేస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.4 వేల చొప్పున అందజేస్తున్నట్లు తెలిపారు. దాదాపు ఇంటికే వెళ్లే ప్రతి నెలా 1వ తేదీనే అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జి వినోద్, అంగన్వాడీ టీచర్ హంసవేణి తదితరులు పాల్గొన్నారు.

## రాస్ వృద్ధాశ్రమంలో అన్నదానం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న రాస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు కే.ఎం పురం గ్రామానికి చెందిన లేస్య పుట్టినరోజు సందర్భంగా తండ్రి కృష్ణచైతన్య నీరజ, నాన్నమ్మ ,కస్తూరి వీరు కుటుంబ సమేతంగా అన్నదానం పండ్లు స్వీట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎం. కిషోర్ యాదవ్ వృద్ధులు, ప్రకాష్ పాల్గొన్నారు.



## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తడ పాఠశాలలకు లైబ్రరీ షెల్ఫ్ బహుకరణ

**తడ, మేజర్ న్యూస్:** లయన్స్ క్లబ్ అఫ్ సూళ్లూరుపేట షార్ వారి అద్వర్యంలో తడ మండలం అండగుండాల గ్రామం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కు లైబ్రరీ షెల్ఫ్ ను సోమవారం అందజేశారు, లయన్స్ క్లబ్ సభ్యులు అప్పారావు జన్మదినం సందర్భముగా ఆయన సహకారం తో లైబ్రరీ షెల్ఫ్ ను సూళ్లూరుపేట శివాలయం చైర్మన్ తాడిపత్తి ఆదినారాయణ చేతులు మీదుగా ప్రారంభించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘు రామయ్యకు అందించడం జరిగింది, దింతో పాటు విద్యార్థులకు ఉపయోగపడేవిదంగా నోట్ బుక్స్ ,విద్యార్థులు కూర్చోవడానికి అవసరమైన స్టడీ టైం పట్టలను కూడా లయన్స్ క్లబ్ వారు అందించడం జరిగింది, అప్పారావు చేత కేకు కట్ చేయించి అందరికి పంచిపెట్టారు, ఈ సందర్భముగా ఇటీవల శివాలయం చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన లయన్స్ క్లబ్ సభ్యులు తాడిపత్తి ఆదినారాయణ రెడ్డిని లయన్స్ క్లబ్ సభ్యులంతా కలిసి సన్మానించి సత్కరించారు,ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ లలిత , రీజియన్ సెక్రటరి డా ఆదిశేషారెడ్డితో పాటు లయన్ మెంబెర్స్ వసుంధర, లలితా రెడ్డి,హేమలత, మధుసూదన రెడ్డి, రాధాక్రిష్ణ రావు, మురళీధర్, హరి నారాయణ రెడ్డి , సురేష్ , అంకుల రావు, శివకుమార్, టీచర్స్ ఉస్మాన్ బాషా, సృజన్ పాల్గొనడం జరిగింది.



## నేడు రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయండి: బసవనూరు భాస్కర్

**చిట్టమూరు మేజర్ న్యూస్:** జనసేన అధినేత,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం ఉదయం చిట్టమూరు మండల కేంద్రానికి కూడలి ప్రాంతమైన కొత్తగుంటలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలని జనసేన ఉమ్మడి నెల్లూరు జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి,వాకాడు ఏఎంసి డైరెక్టర్ బసవనూరు భాస్కర్ కోరారు.మెగా అభిమానులు,జనసేన నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున రక్తదాన శిబిరంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



## డాక్టరేట్ అందుకోవడంతో బాధ్యత పెరిగింది, బడుగు బలహీన వర్గాలకు సేవలు

**- శ్రీకాళహస్తి ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఎంజీఎం గ్రూప్ సంస్థలు డైరెక్టర్ గుడ్లూరు మయూర్ డాక్టరేట్ పట్టా అందుకోవడం జరిగింది. శ్రీకాళహస్తి డాక్టర్ భువనేశ్వరి హాస్పిటల్లో 1985 అక్టోబర్ 22 న జన్మించి, ప్రాథమిక విద్య శ్రీకాళహస్తిలో పూర్తి చేసి ఉన్నత చదువులు బిఇ ఎంఎస్, ఎంబీఏ విదేశాలలో చదివి అక్కడ స్థిరపడే మంచి అవకాశం ఉన్న వదులుకుని 2010 సంవత్సరంలో శ్రీకాళహస్తికి వచ్చి తండ్రి ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున్ నాయుడు బాటలో నడవాలని, అత్యంత ప్రియమైన శ్రీకాళహస్తి స్థిరపడాలని నిర్ణయించుకుని ఉన్నత విద్యవంతురాలైన తన సతీమణి గుడ్లూరు ఐశ్వర్య లక్ష్మి ఆర్థికంగా, రాజకీయంగా రాజమండ్రిలో ఉన్నత స్థాయిలో ఉండి విశ్వనగరమైన హైదరాబాదులో స్థిరపడే అవకాశం ఉన్న శ్రీకాళహస్తిలో మన జీవితం ముందుకు సాగాలని తమ బిడ్డలు గుడ్లూరు సీయాన్, గుడ్లూరు నేహా మహన్య లను శ్రీకాళహస్తి ఎంజీఎం స్కూల్ లో చదివించడం జరిగింది. గత 20 సంవత్సరాలు నుండి 26 సార్లు ఎంజీఎం రక్తదాన శిబిరాలను నిర్వహించారు. తను స్వయంగా 2005 నుండి 2025 వరకు 20 సార్లు రక్తదానం చేసి 300కు పైగా ఎంజిఏం హాస్పిటల్స్ తరఫున ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించి కరోనా సమయంలో ఆక్సిజన్ ప్లాంటు, కోవక్సిన్ వ్యాక్సిన్ ని శ్రీకాళహస్తిలో ఎంజిఎం హాస్పిటల్లో అందుబాటులోకి తెచ్చి వేలాది మందికి ప్రాణదానం చేశారు. గత 15 సంవత్సరాలుగా 365 రోజులు స్థానికంగా శ్రీకాళహస్తిలో అందుబాటులో ఉంటూ వందలాది మందికి ఉపాధి కల్పిస్తున్నారు. ఈ సేవలకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నీతి అయోగ్ చే గుర్తింపు పొందిన యునైటెడ్ నేషన్ జెనీవా వారి భారత్ వర్చువల్ యూనివర్సిటీ నుంచి ఆ చైర్మన్ డాక్టర్ కుమార్ రాజేష్ చేతులు మీదుగా బీహార్ రాష్ట్ర



రాజధాని పాట్నాలో 31-08-2025 జరిగిన స్నాతకోత్సవంలో డాక్టరేట్ అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టరేట్ అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, నా బాధ్యత మరింత పెంచిందని తెలియజేశారు. ఎంజీఎం విద్యాసంస్థలు 2001లో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి, నారా రామ్మూర్తి నాయుడు, చేతులు మీదుగా ప్రారంభించి 25 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంలో త్వరలో శ్రీకాళహస్తిలో సీబీఎస్ఈ స్కూల్ ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్. శ్రీకాళహస్తి స్థానిక శాసన సభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి చేతులు మీదగా ప్రారంభిస్తామని తెలియజేశారు. ఎంజీఎం సంస్థలలో చదివి విదేశాలలో స్థిరపడిన 100 మందితో కలిసి ఒక సంస్థను ఏర్పరిచి శ్రీకాళహస్తి పరిసరాలలో ఎంజీఎం సంస్థలతో అనుబంధం ఉన్న 20 వేల మంది కుటుంబాలకు టెక్నాలజీ ద్వారా అవసరమైన సహాయ, సహకారాలు ఎప్పటికప్పుడు అందించాలనే ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. తనకు దైవం ఇచ్చిన ప్రతి రూపాయిని ప్రతి, అవకాశాన్ని శ్రీకాళహస్తిలో పెట్టుబడిగా పెట్టి శ్రీకాళహస్తి ప్రజలు అందరి సహకారంతో మరింత మందికి ఉపాధి కల్పిస్తూ అందరివాడు డాక్టర్ మయూర్ అనే విధంగా మరింత సహనంతో బాధ్యతాయుతంగా మసులుకుంటానని ఈ సందర్భంగా తెలియజేశారు.

## నారా చంద్రబాబు నాయుడుకి అభినందనలు తెలిపిన శంకర్ యాదవ్

**తిరుపతి, మేజర్‌న్యూస్ :** నారా చంద్రబాబు నాయుడు 1995 సెప్టెంబర్ 1న తొలిసారిగా ఉమ్మడి ఏపీ సీఎంగా తొలిసారిగా ప్రమాణస్వీకారం చేశారు 30 సంవత్సరాలు అయిన సందర్భంగా సోమవారం అలిపిరి పాదాల మండపం వద్ద కొబ్బరికాయలు కొట్టి వెంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తూ ఆరోగ్యంగా ఉండాలని, ప్రజల మన్ననలు పొందాలని,చంద్రబాబు నాయుడు కి శుభాభినందనలు తెలిపారు రాష్ట్ర అఖిల భారతీయ యాదవ మహాసభ అధ్యక్షులు శంకర్ యాదవ్ ఈ సందర్భంగా శంకర్ యాదవ్ మాట్లాడుతూ 30 ఏళ్ల క్రితం సరిగ్గా ఇదే రోజున తెలుగు రాజకీయాల్లోనే కాదు..భారత దేశ రాజకీయాల్లో ఒక దార్శనికుడి శకం మొదలైన చారిత్రాత్మక సందర్భం. తెలుగుదేశం అధినేత , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



1995 సెప్టెంబర్ 1న తొలిసారిగా ఉమ్మడి ఏపీ సీఎంగా తొలిసారిగా ప్రమాణస్వీకారం చేశారు. తెలుగు నేలపై 4 సార్లు ముఖ్యమంత్రిగా 14 ఏళ్ల 11 నెలలు.. అంటే 5,442 రోజులు పని చేసిన ఏకైక సీఎంగా రికార్డు సృష్టించిన ఘనత సీఎం చంద్రబాబు దక్కింది. 15 ఏళ్ల కాలంలో రాష్ట్ర రాజకీయాల్లోనే కాదు దేశ రాజకీయాల్లో కూడా అనేక సంక్షోభాలను పరిష్కరించిన అపర చాణక్యుడిగా చంద్రబాబు జాతీయ స్థాయిలో పేరుగాంచారు. ముఖ్యంగా విజనరీ అన్న పదానికి ఏకైక నిర్వచనం..చంద్రబాబు అనడంలో అతిశయోక్తి లేదు. హైటెక్ సిటీ, సైబరాబాద్, శంషాబాద్ ఎయిర్ పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్డు ఆయన విజన్ కు సజీవ సాక్ష్యాలు. నాడు హైదరాబాద్ లో హైటెక్ సిటీ.. నేడు అమరావతిలో క్వాంటం వ్యాలీకు రూపకల్పన చేసిన దార్శనికత ఆయన సొంతం. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటులో చంద్రబాబు కింగ్ మేకర్ పాత్ర పోషించారు. 2024లో సీఎం అయ్యాక సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ వరుసగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ, చంద్రబాబు 4.%ా% సూపర్ హిట్ చేశారు. అమరావతి, పోలవరం నిర్మాణం, విశాఖను ఆర్థిక, ఐటీ రాజధాని, అమరావతి, పోలవరం నిర్మాణం, విశాఖను ఆర్థిక, ఐటీ రాజధాని, రాయలసీమను పారిశ్రామిక కేంద్రంగా మార్చేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నారు. రానున్న కాలంలో మన విజనరీ రాష్ట్రం అన్ని రంగాల్లో శరవేగంగా పురోగమిస్తూ, దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా నిలవడం ఖాయం మన్నారు. చిట్టి యాదవ్, కరణం సందీప్, సంతోష్, సదాశివం, శ్రీకాంత్, చైతు పాల్గొన్నారు.

## క్వారీకి వ్యతిరేకంగా గ్రామస్తులు నిరసన

**తొట్టంబేడు మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం తొట్టంబేడు పంచాయతీ జగనన్న కాలనీ సమీపంలో సర్వే నంబర్ 157లో గతంలో మూతబడిన క్వారీ తిరిగి ప్రారంభించడం కోసం కొంతమంది వ్యాపారస్తులు తొట్టంబేడు మండలం రెవెన్యూ కార్యాలయానికి ఎన్వోసీ కోసం దరఖాస్తు చేసుకున్నారు. విషయం తెలుసుకున్న తొట్టంబేడు పంచాయితీ ప్రజలు ఎన్వోసీ ఇవ్వొద్దని 97 తాహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సర్వే నంబర్ కు సమీపంలో కాలనీ నివాసాలూతో పాటు గోడౌన్స్, మున్సిపల్ పారిశుద్ధ నీటి కేంద్రం, జల వనరులు కేంద్రం, పిహెచ్ఈ సెంటర్, హై స్కూల్ నూతనంగా నిర్మాణంలో ఉన్నాయి. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల ఉన్నాయి. ఈ సందర్భంగా సోమవారం తొట్టంబేడు ఎమ్మార్వోని కలిసి వినత పత్రం ఇవ్వడం జరిగింది. ఎన్ఓసి ఇచ్చి ప్రారంభిస్తే స్థానిక ప్రజలకు అనారోగ్యంతో పాటు గృహాలు బీటలు భారీ వారి ఇల్లులు దెబ్బతింటాయని గ్రామస్తులు తెలిపారు. తమ జీవనోపాధి కోల్పోతామని ఆర్థికంగా చితికి పోతామని ఎమ్మార్వో కి వినతి పత్రం ఇచ్చారు.



## పండుగలా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమన్నీ ఏపీఎస్‌ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం ఆధ్వర్యంలో పండగలా నిర్వహించారు. గుడిపల్లి మండలం, యామనూరు గ్రామంలోని రెండవ క్లస్టర్‌లో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పింఛన్ కేవలం ఒక ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులు, విధవలు, వికలాంగులు వంటి అర్హులైన వర్గాల పట్ల చూపుతున్న సానుభూతి మరియు సంక్షేమానికి నిదర్శనం అని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్కరి కష్టాలను గుర్తించి, ప్రజల పక్కన నిలబడతుందని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అందిస్తామని భరోసా ఇచ్చారు. లబ్ధిదారులు ఈ పథకాన్ని ప్రభుత్వం వేగంగా, పారదర్శకంగా అమలు చేస్తోందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ బాలాజీ, స్టేట్ బీసీకార్పొరేషన్ డైరెక్టర్ అరుణాచలం స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి బాల్ బాడ్మింటన్ ఛాంపియన్‌గా చిత్తూరు జిల్లా

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** రాష్ట్రస్థాయి బాల్ బాడ్మింటన్ సబ్ జూనియర్ బాలుర విభాగం ఛాంపియన్గా ఉమ్మడి చిత్తూరు జిల్లా నిలిచింది. ప్రకాశం జిల్లా కావలి చెవురులోని ఆశ్రమంలో ఆగస్టు 29 నుంచి 31 వరకు పదవ సబ్ జూనియర్స్ బాలబాలికల బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలను నిర్వహించారు. రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో సబ్ జూనియర్స్ విభాగంలో శ్రీకాకుళం చిత్తూరు ఫైనల్‌కు చేరుకోగా ఇరు జట్ల మధ్య హెూరాహెూరీగా సాగిన ఈ పోటీలో చిత్తూరు విజేతగా నిలిచి ఛాంపియన్షిప్‌ను కైవసం చేసుకుంది. బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బాలాజీ అధ్యక్షులు వెంకటస్వామి చైర్మన్ జగన్నాథ నాయుడు సభ్యులు పీడీ గోపి రమణ క్రాంతి కుమార్ పవన్ ఫయాజ్ సుజాత క్రీడాకారులకు, శిక్షణలో మెలకువలు నేర్పి విజయానికి తోడ్పడిన అవినాష్ రెడ్డికి అభినందనలు తెలిపారు.



## ఎస్టి సెల్ మండల అధ్యక్షుడుగా మేకల లక్ష్మయ్య

**ఓజిలి, మేజర్‌న్యూస్:** వైకాపా ఎస్టి సెల్ మండల అధ్యక్షులుగా మేకల లక్ష్మయ్య వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియమించింది. సోమవారం మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నివాసంలో మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య చేతుల మీదుగా కో ఆప్షన్ సభ్యులు షేక్ . ఖాదర్ బాషా ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన ఎస్టి సెల్ మండల అధ్యక్షుడుగా మేకల లక్ష్మయ్య ను వైకాపా మండల అధ్యక్షులు పాదర్తి హరనాథ్ రెడ్డి,వైకాపా సీనియర్ నాయకులు దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాషా, వైకాపా నాయకులు పిండుకూరు మధుసూదన్ రెడ్డి, తదితర నాయకులు లతో కలిసి ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడ్డ వారికి పదవులు దక్కడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు సురేష్ రెడ్డి, పెంచలయ్య, పి.ప్రసాద్ పాల్గొన్నారు.



## స్మార్ట్ కార్డులు పంపిణీ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** రూరల్ మండలంలోని బయ్యప్పగారి పల్లె పంచాయతీ ఎం కొట్టూర్ గ్రామ హరిజనవాడలో రేషన్ సాఫ్‌లో సోమవారం కొత్త రేషన్ కార్డులుస్మార్ట్ కార్డులు పంపించేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం నాయకులు అధికారులుకలసి కార్డులు పంపిణి చేసినారు. టీడీపీ నియో జకవర్గం నాయకులు రైతుసంఘం అధ్యక్షులు జగదీష్ నాయుడు. హరి, జగన్నాథం, మోహన్, బాలాజీ, ఫాండు, గ్రామస్తులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వృద్ధురాలికి పింఛన్ పంపిణీ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పాతపేటలోని 14వ వార్డు కౌన్సిలర్ సునీత నాగరాజ్ వారి ఆధ్వర్యంలో హాస్పిటల్లో రత్నమ్మ అనే వృద్ధురాలికి సచివాలయం సెక్రటరీ ద్వారా హాస్పిటల్ కి వెళ్లి పింఛన్‌ను పంపిణీ చేయడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాన్ని పలమనేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి సహకారంతో ప్రతి ఒక్కరికి పింఛన్లు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ఆ వార్డులో ఉన్న పింఛన్ దారులు అందరికీ ఉదయం 6 గంటలకు ఇంటింటికి వెళ్లి నగదు పంపిణీ చేయడం జరిగిందన్నారు.



## దార్శనికతకు పర్యాయపదం చంద్రబాబు నాయుడు

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముప్పై సంవత్సరాలు క్రితం తొలిసారిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణం చేసి, సరికొత్త ఆలోచనలతో అభివృద్ధిని సుస్థిరం చేసిన సిబియన్ దార్శనికతకు పర్యాయపదంగా నిలిచారని శ్రీకాళహస్తి బీసీ తెలుగుదేశంపార్టీ నాయకులు తెలిపారు. వారు మాట్లాడుతూ తరలి రండి జన్మభూమికి తల్లిపాల రుణం తీర్చుకోవడానికి.. అని 1997 జనవరి 1న చంద్రబాబు ప్రవేశపెట్టిన జన్మభూమి కార్యక్రమం ఎన్నో పల్లెల్లో అభివృద్ధి వెలుగులు తీసుకొచ్చిందని, ప్రవాసాంధ్రులను సైతం కదలించి వారు జన్మభూమికి సేవ చేసేలా చేసిందని కొనియాడారు. పాలనలో పారదర్శకత కోసం ఈ-గవర్నెన్స్ ప్రజలకు ఈ-పరిపాలన అందించేందుకు 160 సేవలతో ఈ-సేవా కేంద్రాలు ఏర్పాటు, ఏపి అధికారిక వెబ్సైటు ఏపీ ఆన్లైన్ రికార్డుల కంప్యూటీకరణ, రెవెన్యూశాఖను కంప్యూటీకరణ చేసింది చంద్రబాబు అని, నేడు వాట్సప్ గవర్నెన్స్‌తో పరిపాలనను మన అరచేతిలోకి తెచ్చారన్నారు. చంద్రబాబు తెచ్చిన ఇంకుడు గుంతలు అన్నారు. జలసంరక్షణ, భూగర్భ జలాలు పెంపు కోసం నాడు నీరు-మీరు, ఇంకుడు గుంతలు అని సిబియన్ ఇచ్చిన పిలుపు నేడు అదే దేశానికి ఆదర్శం అయ్యిందని కొనియాడారు. ఒక ముఖ్యమంత్రి తన పాలనలో టెక్నాలజీని ఉపయోగించి ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలను అందించడమన్నది దేశం మొట్టమొదటిసారిగా చంద్రబాబు రూపంలో చూసిందని, టెక్నాలజీ ఫలాలు సామాన్యుడికి అందినప్పుడే ఆ సాంకేతికతకు సార్థకత అని నమ్మిన గొప్ప అభివృద్ధి దార్శనికుడు మన చంద్రబాబు కావడం తెలుగు వారందరికీ గర్వకారణం అని



కొనియాడారు. చంద్రబాబు విజన్‌కు నిదర్శనం హైటెక్ సిటీ అని, ఐటి అంటే ఇన్కమ్ టాక్స్ అని మాత్రమే తెలిసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు, ఐటి అంటే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అనే మాటని పరిచయం చేసిన గొప్ప ఆలోచనాపరుడు మన చంద్రబాబు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, వన్నియకుల క్షత్రియ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం సింగిల్ విండో చైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, క్లస్టర్ ఇన్‌ఛార్జి పేట బాలాజీ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, సయ్యద్ చాంద్ బాషా, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకులు యం.యస్.రెడ్డి, మణి, సంజాకుల మురళీకృష్ణ, సులేమాన్, గంగనపల్లి రమేష్, కృష్ణమూర్తి, మదన్, గాజుల భగత్, భాస్కర్ పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది

**తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్**

**ఓజిలి, మేజర్‌న్యూస్:** పెన్షన్లపంపిణీ చరిత్రలో చిరస్థాయిగా



నిలిచిపోతుం దని ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ పేర్కొన్నారు. సోమవారం ఓజిలి గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఒక పండుగలా సాగింది. ఒకటో తేదీ రావడంతో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు మైలం జయచంద్రారెడ్డి, అట్లా మల్లికార్జున యాదవ్ హాజరై అధికారులతో కలిసి లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. చంద్రన్న ప్రభుత్వం ఎలా ఉంది, పెన్షన్ ఎంత వస్తోంది, సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రం 40 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయిందని, ఇచ్చిన మాట తప్పి జగన్ మడ మ తిప్పారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లను పెంచి మాట నిలబెట్టుకున్నారని ప్రశంసించారు. రాష్ట్రంలో రూ.200 ఉన్న పింఛనను రూ.2వేలు చేసింది, గత ప్రభుత్వం రూ.3వేలు వేలు చేసిన పింఛనను ఒకేసారి రూ.4 వేలకు పెంచిన సీఎం చంద్రబాబు పేదల పక్షపాతిగా చిరకాలం నిలిచిపోతారన్నారు. పెన్షన్ పంపిణీ చేసే సమయంలో లబ్ధిదారుల కళ్లల్లో చాలా ఆనందం చూశామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకోంటోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పెన్షన్ దారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## ప్రజలతో కిక్కిరిసిన ఎంపీ కార్యాలయం

**ప్రజల విన్నపాలను ఓపికతో విన్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు, లక్ష్మీ నగర్ కాలనీలోని చిత్తూరు ఎంపీ కార్యాలయం ప్రజలతో క్రిక్కిరిసింది. చిత్తూరు పార్లమెంటు పరిధిలోని ప్రజలు, తమ అభిమాన నేత, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావును కలిసి తమ విన్నపాలను విన్నవించుకునేందుకు క్యూ కట్టారు. వినతిపత్రాలను ఎంపీ దగ్గుమళ్ళకు అందించి తమ కష్టాలను చెప్పుకున్నారు. దీనికి సానుకూలంగా స్పందించిందిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. వారి ఇబ్బందులని ఓరిమితో విన్నారు. ప్రతి సమస్యకు పరిష్కారాన్ని చుపారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ ప్రజాసేవే తనకు పరమావధి అన్నారు. చిత్తూరు పార్లమెంటు పరిధిలోని నలుమూల నుంచి వచ్చిన ప్రజలకు బాసటగా నిలవడమే తన ప్రథమ కర్తవ్యం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో .., ఆయన ఆశయాలకు అనుగుణంగా పని చేయడం సంతృప్తిగా ఉందని ఎంపీ తెలిపారు.



## తారురోడ్డు నిర్మాణానికి రూ1.44కోట్లు మంజూరు

**రామకుప్పం, మేజర్‌న్యూస్:** స్థానిక సుబ్రహ్మణ్యస్వామి ఆలయం వద్ద తారు రోడ్డు నిర్మాణానికి



రూ1.44 కోట్లు మంజూరైనట్లు టిడిపి మండల అధ్యక్షుడు ఆనందరెడ్డి, మాజీ ఎంపీపీ ఆంజనేయ రెడ్డి తెలిపారు. సోమవారం సుబ్రహ్మణ్య స్వామి ఆలయం నుంచి మిట్టపల్లి వరకు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి ప్రారంభించారు. సుబ్రహ్మణ్య స్వామి వార్షికోత్సవాల సందర్భంగా వాహనాలు రాకపోకులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. దీంతో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే అధికారులతో చర్చించి రోడ్డు నిర్మాణానికి నిధుల మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో నరసింహులు,సీతాపతి, నారాయణచారి, విశ్వనాథ్, సలాం సాబ్, రామలింగారెడ్డి, విజయ్ రెడ్డి, బాలు,అవినాష్, కేశవరెడ్డి, మంజునాథ్ పాల్గొన్నారు.

## విరూపాక్షపురంలో వినాయక లడ్డు వేలం

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని గుండెల గుంట పంచాయితీ వీరుపాక్షాపురం గ్రామంలో వినాయక చవితి పండుగ పురస్కరించుకొని వినాయక స్వామికు నైవేద్యంగా ఉంచిన లడ్డును టీ.రాజకుమార్ 9600 రూపాయలు ద్వారా వేలంపాటలో గణపతి లడ్డు సొంతం చేసుకున్నాడు. ఈ కార్యక్రమంలో విరుపాక్షపురం గ్రామస్తులు, వినాయక విగ్రహ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## వరసిద్ధి వినాయక స్వామి సన్నిధిలో పూజ



**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీ తూర్పువీధిలో గాండ్లమిట్ట కూడలి వద్ద వేణు గోపాలస్వామి ఆలయం ఆర్చి వద్ద ఉన్న వరసిద్ధి వినాయక స్వామి సోమవారం ఉదయం అల్లాల ప్రసాద్ రాజువారి, వల్లెమ్మ మునయ్య, వార్తల వెంకట్రామయ్య కుటుంబ సభ్యులు దినేష్ ఢిల్లీబాబు లక్ష్మయ్య, నాగ మునీంద్ర ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వినాయకచవితి యువజన సేవాసంఘం సభ్యులు పాల్గొన్నారు.

## తెలుగు మహిళ అధ్యక్షరాలుగా నలిని తిరుకుమరన్

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** తెలుగుమహిళ చిత్తూరు నగర అధ్యక్షురాలుగా నలిని తిరుకుమరన్ ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం చిత్తూరు శాసన సభ్యులు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తెలుగు మహిళ అధ్యక్షురాలుగా నలిని తిరుకుమార్‌ను ప్రకటించారు. నలని తీరుకుమరని మాట్లాడుతూ తన గతంలో కార్పొరేటర్‌గా ఉన్నానని, అదేవిధంగా ప్రస్తుతం కోఆప్షన్ నెంబర్ గా కొనసాగుతున్నానని తెలిపారు. తాము చేసిన పార్టీకి సేవను, అభివృద్ధిని గుర్తించి తెలుగు మహిళా అధ్యక్షురాలుగా నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, పార్టీ అధ్యక్షులు సీఆర్ రాజన్, మొదలియార్ కార్పోరేషన్ చైర్మన్ త్యాగరాజులు, మాజీ ఎమ్మెల్సీ దొరబాబులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆదేశాల రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేస్తానని తెలిపారు.



## వైఎస్ఆర్సీపీ కార్యకర్తను పరామర్శించిన ఎంపీపీ

**రొంపిచెర్ల-మేజర్‌న్యూస్:** ప్రమాదవశాత్తు గాయపడిన గానుగచింత గ్రామపంచాయతీ



వైఎస్సార్సీపీ కార్యకర్త షఫీని రొంపిచెర్ల ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం పరామర్శించారు. గత నెల రోజుల క్రితం షఫీ ద్విచక్ర వాహనంలో వెళుతుండగా పాలవ్యాన్ ఢీకొందన్నారు. ఈ ప్రమాదంలో షఫీ కాలు విరిగిందన్నారు. అప్పటి నుండి నెల రోజుల పాటు చికిత్స పొంది వారం రోజుల క్రితం స్వగ్రామానికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం వెళ్ళి పరామర్శించారు. ఆయనకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు బాలాజీ, రెడ్డిశేఖర్, బాబు, కుమార్‌నాయుడు, లీలాప్రసాద్, సురేంద్రనాయుడు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

**రొంపిచెర్ల-మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని టీడీపీ పుంగనూరు నియోజకవర్గ ఇంచార్జి చల్లా రామచంద్రారెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ అమలుకు కృషి చేస్తున్నారన్నారు. మండలంలో 8748 స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అమరనాథ్, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ రఘునాథరెడ్డి, తులసి, చంగల్ రెడ్డి, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రయోజనాల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న దార్శనికుడు చంద్రబాబు



**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల కోసం అహర్నిశలు నిత్యం శ్రమిస్తున్న దార్శనికుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ చెప్పారు. చంద్రబాబు నాయుడు 30 ఏళ్ల పాలన పూర్తి అయిన సందర్భంగా సోమవారం తిరుపతిలో తాతయ్య గుంట గంగమ్మ ఆలయం వద్ద సుగుణమ్మ నేతృత్వంలో పార్టీ నాయకులు మహిళ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో భారీ కేక్ ను కట్ చేసి పంచిపెట్టారు. సమావేశంలో మన్నూరు సుగుణమ్మ మాట్లాడుతూ 1995 సెప్టెంబర్ 1న చంద్రబాబు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా మొదటిసారి బాధ్యతలు స్వీకరించారని గుర్తు చేశారు. 30 ఏళ్లుగా సంపద సృష్టి సంస్కరణలు, దార్శనికత, అభివృద్ధి, ఆత్మవిశ్వాసం అన్న పదాలకు నిర్వచనంగా చంద్రబాబు నిలిచారన్నారు. తెలుగు జాతిఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసిన మహనీయుడు చంద్రబాబు అని కొనియాడారు. మూడు దశాబ్దాల కాలంలో నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా చంద్రబాబు తెచ్చిన 30 అతి కీలకమైన పథకాలు కార్యక్రమాలు సంస్కరణలు ప్రజల్లోకి తీసుకెళ్లారని పేర్కొన్నారు. హైదరాబాదును అన్ని రంగాలలో అభివృద్ధి చేసి హైటెక్ సీఎంగా పేరుగాంచిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కాలానుగుణంగా అందిపుచ్చుకొని అద్భుతాలు సృష్టించగల వన్ అండ్ ఓన్లీ లీడర్ చంద్రబాబు అని పేర్కొన్నారు. అపరిమితమైన మేధా సంపత్తి సృష్టించగల ఏకైక నాయకుడు చంద్రబాబు అని రైతులకు ఉచిత విద్యుత్ తరలించే స్థాయికి విద్యుత్ రంగాన్ని పటిష్టం చేసి రైతన్నలకు ఎంతో మేలు చేశారన్నారు. 2024 ఎన్నికలలో చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి రాష్ట్ర ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సూరా సుధాకర్ రెడ్డి, బుల్లెట్ రమణ, డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ, ఊట్ల సురేంద్ర నాయుడు, టిడిపి నగర అధ్యక్షులు వట్టికుంట చిన్నబాబు, టిడిపి తిరుపతి మహిళ నగర అధ్యక్షురాలు బ్యాంకు శాంతమ్మ, టిడిపి తిరుపతి పార్లమెంటు అధికార ప్రతినిధి మునిశేఖర్ రాయల్, కార్పొరేటర్ అన్న అనిత, కుమార్ అమ్మ విజయలక్ష్మి సరోజమ్మ యశోద రేఖ రజిని, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాలుగు సార్లు సీఎంగా చంద్రబాబు పాలన భేష్

**పలమనేరు, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు తొలిసారి సీఎంగా బాధ్యతలు చేపట్టి ఆదివారానికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.... చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రెండు తెలుగు రాష్ట్రాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి విజన్ నాయకులుగా రాణించారని గుర్తు చేశారు. మూడు దశాబ్దాల కాలంలో నాలుగు సార్లు సీఎం గా 30కి పైగా కీలకమైన పథకాలు, కార్యక్రమాలతో ఎన్నో సంస్కరణలను ఆయన తీసుకొచ్చారన్నారు. దేశంలోనే సంచలనంగా మారిన



ప్రజల వద్దకు పాలన ప్రజలను భాగస్వామ్యం చేసే జన్మభూమి కార్యక్రమం ప్రజా చైతన్యంతో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం దీపం ఆదరణ పథకం, డ్వాక్రా సంఘాల ఏర్పాటు ఐటీకి ప్రాధాన్యత హైటెక్ సిటీ నిర్మాణం, అన్నా క్యాంటీన్ల ఏర్పాటు నదుల అనుసంధానం ఇలా చాలా కార్యక్రమాలను తెచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. 30 ఏళ్ల ఆయన రాజకీయ ప్రస్థానంలో తాము సుదీర్ఘకాలం ఆయనతో కలిసి పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

## బసవతారకం హాస్పిటల్ తరపున క్యాన్సర్ పరీక్షలు

**శాంతిపురం మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు,హిందూపురం ఎమ్మెల్యే, సినీ హీరో, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్ నందమూరి బాలకృష్ణ సూచనల మేరకు కుప్పం నియోజకవర్గంలో ప్రజల సౌకర్యార్థం సంచార క్యాన్సర్ స్క్రీనింగ్ వాహనంలో క్యాన్సర్ పరీక్షలను నిర్వహిస్తున్నట్టు బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ వైద్య



బృందం తెలిపారు. ఇందులో భాగంగా శాంతిపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం బసవతారకం సంచార క్యాన్సర్ స్క్రీనింగ్ వాహనంలో సుమారు 350 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించినట్టు వైద్యులు తెలిపారు. క్యాన్సర్ బారిన పడకుండా ఉండటానికి తీసుకోవాల్సిన చర్యలు జాగ్రత్తలను వివరించారు. క్యాన్సర్ ను అశ్రద్ధ చేయరాదని తొలి దశలోని గుర్తించి వైద్యం చేయించుకోవాలని తెలిపారు. నాయకులు మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గం లో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని అందుకోసం అన్ని చర్యలు మన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకుంటారని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ వైద్య సిబ్బంది తెలుగుదేశం నాయకులు విశ్వనాథ్ నాయుడు , ఉదయ్ కుమార్, విజయరామిరెడ్డి, చంద్ర, పివి నాగరాజు శ్యామల గోపాల్ రాజేంద్ర శాంతిపురం మెడికల్ ఆఫీసర్ వంశీకృష్ణ ప్రసాద్, పలువురు నాయకులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలందరికీ మేలు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ప్రజా ప్రభుత్వంలో పేదలందరికీ మేలు జరుగుతుందని దేశంలో క్రమం తప్పకుండా ప్రతి నెల 1వ తేదీన సామాజిక పింఛన్లు అందించడమే కాకుండా, పింఛన్ మొత్తాన్ని పెంచిన ఘనత కూడా కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని పెన్షన్ పథకాన్ని ప్రారంభించి దేశంలోనే అత్యధిక పెన్ష న్ ఇస్తున్న ఘనత తెలుగుదేశం పార్టీకి మాత్రమే సాధ్యమవుతుందని మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను సోమవారం ఓజిలి మండలంలోని పున్నేపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ చేశారు. వారిని ఆప్యాయంగా పలకరించి ప్రతి నెలా పెన్షన్ సక్రమంగా అందుతోందా?అని ఆరా తీశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ లను తుచ తప్పకుండా అమలు చేస్తున్నామని, అవ్వా, తాతల కళ్లల్లో ఆనందం చూస్తున్నామని కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తోంది. క్రమం తప్పకుండా 1వ తేదీనే పెన్షన్లు అందిస్తూ ప్రజలకు ఇబ్బంది



లేకుండా సీఎం నారా చంద్రబాబు నాయుడు చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పింఛన్లు పెంచడంతో అవ్వ, తాతలు, అక్క చెల్లెమ్మలు లబ్ధిదారులు ఎంతో సంతోషంగా ఉన్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకుని పెన్షన్ ను లబ్ధిదారుల ఇంటి దగ్గర పంపిణీ చేసాం . తెలుగుదేశం పార్టీది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని రాబోయే రోజుల్లో సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేసి ప్రజల నమ్మకాన్ని విశ్వాసాన్ని నిలబెట్టుకుంటాం అని ఆయన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## సిపిఎస్ ఉద్యోగుల జీవితాల్లో చీకటి రోజు

**- సిపిఎస్ జిల్లా నాయకులు సమీర్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** సిపిఎస్ ఉద్యోగుల జీవితాల్లో సెప్టెంబర్ ఒకటవ తేదీ చీకటి రోజు అని సిపిఎస్ జిల్లా నాయకులు సమీర్ అన్నారు. సోమవారం విజయవాడ లెనిన్ సెంటర్ నందు ఏపీ సిపిఎస్ ఈ ఏ ఆధ్వర్యంలో పెన్షన్ మార్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా నాయకులు సమీర్, నరసింహులు , అమరేంద్ర,రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**బిజెపి నాయకుల డిమాండ్**

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** రానున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్, ఆర్జేడీ పార్టీలు భారతీయ జనతా పార్టీ మీద అసత్య ప్రచారాలు చేస్తున్నాయని చిత్తూరు బిజెపి నాయకులు చిట్టి బాబు కొల్లా తెలిపారు.దీనితో పాటు బీహార్ లో జరిగిన మహాఘట్ బంధన్ వేదిక పై, ప్రధాని నరేంద్ర మోదీ మాతృమూర్తి హీరా బెహన్ పై చేసిన వ్యాఖ్యలు అత్యంత దారుణం, అభ్యంతరకరమని,రాహుల్ గాంధీ చేసిన నీచమైన వ్యాఖ్యలకు దేశంలోని మహిళా సోదరీమణులు అందరూ తలవంచుకునే విధంగా ఉందని, గుజరాత్ ముఖ్యమంత్రిగా నరేంద్ర మోదీ ఉన్నప్పటినుండి, వారి పరిపాలనపై చదువుపై కులంపై కాంగ్రెస్ ఆర్జెడి పార్టీలు చేస్తున్న నీచమైన వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం చిత్తూరు ఒకటవ టౌన్ పోలీస్ స్టేషన్ లో చిత్తూరు బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు కొల్లా ఆధ్వర్యంలో బిజెపి నాయకులు రాహుల్ గాంధీ పై కంప్లైంట్ చేయడం జరిగింది. భవిష్యత్తులో మహిళలపై ఎలాంటి అవమానకరమైన వ్యాఖ్యలు చేయకుండా రాహుల్ గాంధీ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బ్రహ్మానంద రెడ్డి, రెడ్డీ మస్తాన్, సంషీర్ భాష, ఉదయ్ కుమార్, సునీల్ కుమార్, హేమంత్, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు నగర ఐటీడీపీ అధ్యక్షుడిగా ఏ. సాయికుమార్...

**చిత్తూరు మేజర్ న్యూస్:** చిత్తూరు నగర ఐటీడీపీ అధ్యక్షుడిగా ఏ. సాయికుమార్‌ను నియమించినట్లు సోమవారం ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతతో పాటు తెలుగుదేశం కుటుంబ సభ్యులందరూ సోషల్ మీడియా వేదికలలో చురుకుగా పాల్గొనాలని సూచించారు.పదవీ బాధ్యతలు స్వీకరించిన సాయికుమార్ మాట్లాడుతూ ... చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్‌కి, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులందరికీ నా మీద విశ్వాసం ఉంచి ఐటీడీపీ టౌన్ అధ్యక్షునిగా నియమించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు. మీ ఆశీస్సులు, మార్గదర్శనం నన్ను ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించేలా దారిచూపుతాయి. ఎల్లప్పుడూ ప్రజా సేవలో అంకితభావంతో ముందుకు సాగుతాను" అని తెలిపారు.



# తెలుగు నేల గర్వించే నాయకుడు సీఎం చంద్రబాబు

**- సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ**
**-ఆ పేరు నేటి తరానికి ఒక స్ఫూర్తి**
**: మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం**

**నాయుడుపేట,మేజర్ న్యూస్:** తెలుగు నెల గర్వించే నాయకుడు సీఎం నారా చంద్రబాబు నాయుడు అని అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనునిత్యం కృషి చేస్తున్నారని సులూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయ శ్రీ అన్నారు. నారా చంద్రబాబు నాయుడు 1995లో తొలిసారిగా ముఖ్యమంత్రి పదవి చేపట్టి 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నాయుడుపేటలోని టిడిపి మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, పార్టీ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే విజయ శ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల వద్దకే పాలన అన్న నినాదంతో ముందుకు సాగారన్నారు. రాష్ట్ర శ్రేయస్సు కోసం, రాష్ట్ర



అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం ఆయన కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత ప్రతి నాయకుడి పై ఉందని ఆ దిశగా నాయకులు కార్యకర్తలు చర్యలు చేపట్టాలన్నారు. మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆ పేరు నేటి తరానికి ఒక స్ఫూర్తి అని రాజకీయాల్లో ఎదగాలనుకునేవారికి ఒక ధైర్యం. నాటి హైటెక్ సిటీ నుంచి నేటి క్వాంటమ్ వ్యాలీ వరకూ.. ఫ్యూచర్ విజన్ తో ఒక సీఎంగా టెక్నాలజీని కొత్తపుంతలు తొక్కించిన ఘనత ఆయనకే సొంతం. ఎన్ని ఎదురుదెబ్బలు తగిలినా.. పడిలేచిన కెరటంలా పాలనలో తన మార్క్ చూపిస్తూ వస్తున్నారని సీఎం నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి రాష్ట్రంలోని మూడు ప్రాంతాలను మూడు కళ్ళుగా భావించి అభివృద్ధి చేశారన్నారు. విజన్ కలిగిన నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. నాలుగు సార్లు ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన నారా చంద్రబాబునాయుడు హయాంలో ఏ నాయకులు గాని అధికారులు గానీ అవినీతికి పాల్పడి జైలుకు వెళ్లిన దాఖలా లేవని అయితే ఒక ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన వైసీపీ ఐదేళ్ల పాలల్లో ఎంతోమంది మంత్రులు ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడి జైలుకు వెళ్తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, నాయకులు పేరంశెట్టి శ్రీరాం ప్రసాద్, పసల గంగా ప్రసాద్, కామిరెడ్డి అశోక్ రెడ్డి, మైలారి రాజశేఖర్, చక్రపాణి, పోట్లపూడి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన

## - జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** వినాయక నిమజ్జన ఏర్పాట్లను సోమవారం తిరుపతి కంట్రోల్ నుంచి పరిశీలించారు జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు జిల్లా వ్యాప్తంగా 4670 విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగినదని. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 4252 వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయడం జరిగిందని ఇంకా మరో ఐదు రోజులలో 458 వినాయక విగ్రహాలను దశల వారిగా నిమజ్జనం జరిగే ప్రాంతంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా బందోబస్తు ఏర్పాటు



చేయాలని అధికారులకు సూచించారు.జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ డిఎస్పీ స్థాయి అధికారులతో నిమజ్జనం జరిగే ప్రదేశాలు పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.
నిమజ్జనం చేసే ప్రాంతంలో ఎట్టి పరిస్థితుల్లోనూ లైటింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు.ట్రాక్టరు, టాటాఏసి, లారీలలో తీసుకువస్తున్న విగ్రహాల వద్ద అప్రమత్తంగా ఉండాలన్నారు.
ఆ వాహనాలలో ఉన్న ప్రజలను ఒడ్డున దింపిన తరువాత ఐదుగురు మాత్రమే విగ్రహాన్ని నిమజ్జనం చేసేందుకు అనుమతించాలన్నారు.ఎక్కువ మందిని అనుమతించడం వల్లన గందరగోళ పరిస్థితి నెలకొని ప్రమాణాలు జరిగే అవకాశం ఉందని అధికారులకు సూచించారు.జాతీయ రహదారులపై ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా చూడాలని ట్రాఫిక్ సిబ్బందికి ఆదేశించారు.విగ్రహాల తాకిడిని బట్టి ట్రాఫిక్ పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.మరోవైపు డ్రోన్ కెమెరాలు ఆకాశ మార్గం ద్వారా బీట్లు ఏర్పాటు చేశామని... ట్రాఫిక్ రద్దీ గా ఉంటే డ్రోన్ సిబ్బంది ట్రాఫిక్ పోలీసులతో కోఆర్డినేషన్ చేస్తారని తెలిపారు.నేను ఇచ్చే ఆదేశాలు కచ్చితంగా అమలు చేయాలని... విధి నిర్వహణ లో అలసత్వం వహిస్తే.. సహించేదిలేదన్నారు.అదే విధంగా పోలీసు వారు నిబంధనలను ఎవరు ఉల్లంఘన చర్యలు తప్పవన్నారు.

# టిటిడి కళ్యాణ మండప నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ఆదిమూలం

**సత్యవేడు మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడులో నూతనంగా నిర్మిస్తున్న టిటిడి కళ్యాణ మండప నిర్మాణ పనులను స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సోమవారం పరిశీలించారు.స్థానిక నేతలతో కలిసి నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ఒక్కో మండలానికి 30 లక్షలు మంజూరు అయిందన్నారు.ప్రత్యేకంగా సత్యవేడు మండలానికి యాభై లక్షల రూపాయలు కేటాయించారన్నారు. అలాగేవరదయ్యపాలెం,¬ కవిబిపురం, బుచ్చినాయుడు కండ్రిగ మండలాలకు సంబంధించి 24 పంచాయతీ భవనాలకు నిధులు మంజూరైనట్లు ఆయన పేర్కొన్నారు.దీంతోపాటు వరదయ్యపాలెం మండలం కదూరు క్రాస్ నుంచి తమిళనాడు తర్చూరు ఆరు లైన్ల రోడ్ కలపడానికి కూడా ప్రతిపాదనలు సిద్ధమైందన్నారు.మరమ్మతుకు గురైన సత్యవేడు డిగ్రీ కళాశాల భవనాన్ని పూర్తిస్థాయిలో బాగు చేయడానికి అవసరమైన నిధులు విడుదలకు కృషి చేస్తానన్నారు. ప్రస్తుతం అన్న క్యాంటీన్ భవన నిర్మాణ పనులు కూడా ప్రారంభమైందన్నారు. గత రెండేళ్లుగా టిటిడి కళ్యాణ మండప నిర్మాణ పనులు సంబంధించి అనేక ఒడిదుడుకులు ఎదురయ్యాయి.అయితే ఎట్టకేలకు అన్ని బాల అరిష్టాలు దాటి టిటిడి కళ్యాణ మండప నిర్మాణ పనులు ప్రారంభం కావడం స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో త్రివిక్రమరావు,ఎంఈఓ రవి,అంబేద్కర్ మండల అధ్యక్షుడు రమణ,సభ్యులు అడ్వకేట్ రాజ తదితరులు పాల్గొన్నారు.

